మీరే చదువరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

# నేటి ఈవార్తలు 2026 దినపత్రిక

మీరే విలేకరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

గురువారం THURSDAY 1-1-2026 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00
సంపుటి: 1 Volume:1 || సంచిక: 183 Issue: 183

Published from Jagitial
www.evarthalu.com


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు పుష్య మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:49 సూర్యాస్తమయం - సా. 5:48 తిథి ద్వాదశి రా. 1:46+ వరకు తరువాత త్రయోదశి సంస్కృత వారం సౌమ్య వాసరః నక్షత్రం కృతిక రా. 1:27+ వరకు తరువాత రోహిణి యోగం సాధ్య రా. 9:04 వరకు కరణం బవ మ. 3:24 వరకు భాలవ రా. 1:46+ వరకు వర్జ్యం మ. 2:44 నుండి సా. 4:10 వరకు దుర్ముహూర్తం ఉ. 11:57 నుండి మ. 12:41 వరకు రాహుకాలం మ. 12:19 నుండి మ. 1:41 వరకు యమగండం ఉ. 8:12 నుండి ఉ. 9:34 వరకు గుళికాకాలం ఉ. 10:56 నుండి మ. 12:19 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:13 నుండి ఉ. 6:01 వరకు అమృత ఘడియలు రా. 11:19 నుండి రా. 12:45 వరకు అభిజిత్ ముహూర్తం లేదు గమనిక: + అనగా మరుసటి రోజున




నేటి 'ఈవార్తలు' పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు

**2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు**

– ఎడిటర్
శ్రావణ్ కుమార్ బొమ్మకంటి




నేటి సంచికతో 2026 సంవత్సర క్యాలెండర్ అందుకోగలరు.

## బంగారం-వెండి ధరలు



| | |
|---|---|
| బంగారం (గ్రాము-24 క్యారెట్స్): | రూ.13,522 |
| వెండి (గ్రాము): | రూ.258 |
| ప్లాటినం (గ్రాము): | రూ.5,841 |

## విశ్వవాణి



దక్షిణాఫ్రికాకు చెందిన 16 ఏళ్ల అమ్మాయి కీలక ఆవిష్కరణ చేసింది. చెవికి ఇయర్ ఫోన్స్‌లా ఉండే కెమెరాను అభివృద్ధి చేసింది. వేధింపులు, దాడులకు గురైన సమయంలో ఆ ఇయర్ ఫోన్.. ఆగంతులు, దాడి చేసిన వారి ఫొటోలను తీసి, పోలీసులకు సమాచారం చేరవేస్తుంది.






## రాశి ఫలాలు
1.1.2026

మేషం: ఉద్యోగస్థులు అధికారుల ఆగ్రహానికి గురికావలసి వస్తుంది. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. దూర ప్రయాణ సూచనలున్నవి. వృత్తి వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు కొంత మానసికంగా బాధిస్తాయి.

వృషభం: బంధువుల నుంచి విలువైన సమాచారం సేకరిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అవసరానికి ధన సహాయం అందుతుంది. ఉద్యోగమున సహోద్యోగులతో మాటపట్టింపులు తొలగుతాయి. నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. ఇంటాబయటా మీ మాటకు విలువ పెరుగుతుంది.

మిధునం: వ్యాపారాలలో ఆకస్మిక లాభాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ప్రముఖులతో పరిచయాలు విస్తృతమౌతాయి. విలువైన, వస్త్ర, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. ఉద్యోగమున పదోన్నతులు పెరుగుతాయి. ముఖ్యమైన పనులలో ఆశించిన విజయం సాధిస్తారు.

కర్కాటకం: ఉద్యోగులకు అధికారుల ఆదరణ లభిస్తుంది. చేపట్టిన పనులు జాప్యం కలిగిన నిదానంగా పూర్తిచేస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఏర్పడిన సమస్యలు సర్దుమణుగుతాయి. గృహమున సంతాన వివాహ ప్రయత్నాలు వేగవంతం చేస్తారు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలు తీరుతాయి.

సింహం: సోదరుల మాటపట్టింపులుంటాయి. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. వృత్తి వ్యాపార విషయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకోవడం మంచిది. ఉద్యోగాలలో శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. నిరుద్యోగ ప్రయత్నాలు కలసివస్తాయి.

కన్య: సంతాన విద్యా విషయాలలో శుభవార్తలు అందుతాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి. ఆర్థిక సమస్యలు నుంచి కొంత వరకు బయటపడతారు. ఆర్థికంగా కొంత చికాకులు తప్పవు. గృహనిర్మాణ ఆలోచనలు ఆచరణలో పెడతారు. ఉద్యోగమున బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వహిస్తారు.

తుల: నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. నిరుద్యోగులకు నూతన అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగమున అనుకూల వాతావరణం ఉంటుంది. విలువైన గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. కుటుంబ సభ్యులతో వివాదాలు రాజీ అవుతాయి. సంఘంలో పెద్దలతో పరిచయాలు ఉత్సాహానిస్తాయి.

వృశ్చికం: ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. చిన్ననాటి మిత్రులతో కలిసి విందు వినోదాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో ప్రముఖుల నుంచి ఊహించని ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ఆశించిన పురోగతి సాధిస్తారు.

ధనస్సు: దూరపు బంధువులను కలుసుకుంటారు. ఇతరులతో వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. దీర్ఘకాలిక రుణాలు కొంతవరకు తీరుస్తారు. దూర ప్రయాణాలు కలసివస్తాయి. వ్యాపార విషయంలో నిర్లక్ష్యం చెయ్యడం మంచిది కాదు. ఉద్యోగులకు పని ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.

మకరం: వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ముఖ్యమైన పనులలో తొందరపాటు పనిచేయదు. ఉద్యోగులకు పనిభారం పెరిగినా సమయానికి పనులు పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత అనుకూలంగా ఉంటుంది. విద్యార్థులు నూతన విద్యపై ఆసక్తి పెరుగుతుంది. కొన్ని వ్యవహారాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుని ముందుకు సాగడం మంచిది.

కుంభం: నూతన వ్యాపార ప్రారంభానికి ఇతరుల సహాయం అందుతుంది. సంఘంలో ప్రముఖుల పరిచయాలు పెరుగుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు ఆచరణలో పెడతారు. విలువైన వస్త్రా, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దూరప్రాంతాల వారి నుంచి అందిన సమాచారం కొంత ఆనందం కలిగిస్తుంది. స్థిరాస్తి వివాదాలు పరిష్కారమౌతాయి.

మీనం: ఉద్యోగమున పురోగతి సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. నిరుద్యోగులుకు ఇంటర్వ్యూలకు అందుతాయి. చేపట్టిన పనులు అప్రయత్నంగా పూర్తిచేస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఆశించి లాభాలు పొందుతారు. మిత్రులతో కలిసి విందువినోదాది కార్యక్రమాలలో పాల్గొంటారు. మొండి బాకీలు వసూలవుతాయి.

# 100 కోట్లు

### దేశవ్యాప్తంగా బిలియన్ బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు

### 2015తో పోలిస్తే పదేళ్లలో ఆరు రెట్ల వృద్ధి నమోదు

### వినియోగదారుల్లో సింహభాగం వైర్‌లెస్ ఇంటర్నెట్ వారిదే



న్యూఢిల్లీ: భారత డిజిటల్ రంగంలో చారిత్రక మైలురాయి నమోదైంది. దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల సంఖ్య 100 కోట్ల (1 బిలియన్) మార్కును అధిగమించింది. ఈ విషయాన్ని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ బుధవారం అధికారికంగా వెల్లడించింది. గత దశాబ్ద కాలంలో ఇంటర్నెట్ విస్తరణ ఎంత వేగంగా జరిగిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత పదేళ్లలో భారత్‌లో బ్రాడ్‌బ్యాండ్ వినియోగం ఆరు రెట్ల కంటే ఎక్కువగా పెరిగింది. 2015 నవంబర్ నాటికి దేశంలో కేవలం 13.15 కోట్ల మంది బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు ఉండగా.. 2025 నవంబర్ నాటికి ఆ సంఖ్య రికార్డు స్థాయిలో 100.37 కోట్లకు చేరింది. స్మార్ట్‌ఫోన్ల వాడకం పెరగడం, డేటా చౌకగా లభించడం ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. మరోవైపు, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) కూడా ఇంటర్నెట్ చందాదారుల సంఖ్య పెరిగింది. జూన్ నాటికి 100.28 కోట్లుగా ఉన్న మొత్తం ఇంటర్నెట్ వినియోగదారులు.. సెప్టెంబర్ నాటికి 1.49 శాతం వృద్ధితో 101.78 కోట్లకు చేరారు. దేశంలో వైర్డ్ ఇంటర్నెట్ కంటే వైర్‌లెస్ ఇంటర్నెట్ (మొబైల్ డేటా) వాడేవారే ఎక్కువగా ఉన్నారు. మొత్తం చందాదారుల్లో సుమారు 97.33 కోట్ల మంది వైర్‌లెస్ సేవలు పొందుతుండగా... 4.44 కోట్ల మంది మాత్రమే వైర్డ్ ఇంటర్నెట్ వాడుతున్నారు. బ్రాడ్‌బ్యాండ్ వినియోగం పెరుగుతుండగా... నారోబ్యాండ్ వినియోగదారుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతోంది. అలాగే, వైర్‌లెస్ సేవల ద్వారా వచ్చే సగటు ఆదాయం కూడా వార్షిక ప్రాతిపదికన 10.67 శాతం పెరిగినట్లు ట్రాయ్ నివేదిక పేర్కొంది.

# టీవీలు, ఫ్రిజ్‌లకు స్టార్ రేటింగ్ తప్పనిసరి

### గెజిట్ జారీ చేసిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ

న్యూఢిల్లీ: జనవరి 1 నుంచి రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్లు, ఎల్పీజీ గ్యాస్ స్టవ్‌లు, కూలింగ్ టవర్లు, చిల్లర్స్‌తో సహా అనేక ఉపకరణాలపై కేంద్ర ప్రభుత్వం స్టార్ లేబులింగ్‌ను తప్పనిసరి చేసింది. ఈ మేరకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. బీఈఈ ప్రకారం, డీప్ ఫ్రీజర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, గ్రిడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ ఇన్వర్టర్లకు కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రస్తుతం ఫ్రాస్ట్ ఫ్రీ రిఫ్రిజిరేటర్లు, డైరెక్ట్ కూల్ రిఫ్రిజిరేటర్లు, డీప్ ఫ్రీజర్లు, ఫ్లోర్ స్టాండింగ్ టవర్లు, సీలింగ్, కార్నర్ ఏసీలు, కలర్ టీవీలు, అల్ట్రా హై డెఫినిషన్ టెలివిజన్ వంటి వాటిపై స్టార్ లేబులింగ్ స్వచ్ఛందంగా ఉంది. అయితే, దీనిని నూతన సంవత్సరం నుంచి తప్పనిసరి చేస్తున్నారు. స్టార్ లేబులింగ్ ఉపకరణాల జాబితాను ఎప్పటికప్పుడు నవీకరిస్తామని అధికారిక వర్గాలు వెల్లడించాయి. గతంలో ఎయిర్ కండిషన్లు, ఎలక్ట్రిక్ సీలింగ్ టైప్ ఫ్యాన్లు, స్టేషనరీ స్టోరేజ్ టైప్ ఎలక్ట్రిక్ వాటర్ హీటర్, వాషింగ్ మెషీన్, ట్యూబలర్ ఫ్లోరో సెంట్ ల్యాంప్స్, ఎల్ఈడీ ల్యాంప్స్‌కు ఈ నిబంధన తప్పనిసరిగా ఉంది. ఈ ఉపకరణాల కోసం ప్రజల అభిప్రాయాన్ని కూడా బీఈఈ స్వీకరించింది.



# వేజ్ అంటే..!

### 4 లేబర్ కోడ్స్ డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫై

### ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి!

న్యూఢిల్లీ: కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు సబంధించి డ్రాఫ్ట్ రూల్స్‌ను కేంద్రం నోటిఫై చేసింది. వేతనాలు; సామాజిక భద్రత; పారిశ్రామిక సంబంధాలు; వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన కోడ్‌ల ముసాయిదా నిబంధనలపై అభిప్రాయ సేకరణ చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి వీటిని దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకొచ్చే ఉద్దేశంతో డ్రాఫ్ట్ రూల్స్‌ను ప్రచురించింది. ఉమ్మడి జాబితాలోకి వచ్చే అంశం కావడంతో ఆయా రాష్ట్రాలు కూడా ఈ నిబంధనలను నోటిఫై చేయాల్సి ఉంటుంది. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, 2020కి 30 రోజులు, మిగిలిన మూడు కోడ్‌లకు 45 రోజులు గడువు ఇచ్చింది. గతంలో రాష్ట్రాలు డ్రాఫ్ట్ రూల్స్‌ను ప్రచురించినప్పటికీ.. కొన్ని నెలలు గడిచి పోయిన నేపథ్యంలో ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మరోసారి ముసాయిదా రూల్స్‌ను ప్రచురించాల్సి ఉంటుంది. కొత్త లేబర్ కోడ్‌లను నోటిఫై చేసేంత వరకు పాత చట్టాలు అమల్లో ఉంటాయి. ఈ కోడ్‌లలో వేజ్, అలవెన్స్, గ్రాట్యుటీకీ సంబంధించిన నిబంధనలను పొందుపరిచారు. ఇక, కొత్త లేబర్ కోడ్‌లలో వేజ్' అనే దానికి నిర్వచనం ఇచ్చారు. ఇందులో బేసిక్ పే, డియర్‌నెస్ అలవెన్స్, రిటైనింగ్ అలవెన్సు ఉంటాయి. మిగిలినవి అలవెన్సు రూపంలో ఉంటాయి. ఉద్యోగికి చెల్లించే మొత్తం వేతనంలో అలవెన్సులు 50 శాతం మించకూడదు. అంటే ఇకపై తక్కువ బేసిక్ పే చూపించడానికి వీల్లేదు. పర్ఫార్మెన్స్ బేస్డ్ ఇన్సెంటివ్స్, ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్స్, వేరియబుల్ పే, రీయింబర్స్‌మెంట్స్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటివి 50 శాతం నిబంధన పరిధిలోకి రావు. వీటిని వేజెస్‌గా పరిగణించరు. ఉదాహరణకు ఒక వ్యక్తి వేతనం రూ.80 వేలు అనుకుందాం. ప్రస్తుతం రూ.20 వేలు బేసిక్ ప్లస్ డీఏ, మిగిలిన రూ.60వేలు అలవెన్సుల రూపంలో చెల్లిస్తున్నారనుకుంటే.. అలవెన్సులపై 50 శాతం పరిమితి కారణంగా రూ.40వేలు వేతనంగా చెల్లించి.. మిగిలిన రూ.20వేలు వేజెస్‌లో కలపాలి. పనిచేసిన కాలానికి గానూ ఏడాదికి 15 రోజుల చొప్పున చివరి వేతనాన్ని గ్రాట్యుటీ కింద చెల్లించాలి. ఉద్యోగి రాజీనామా, తొలగింపు, రిటైర్మెంట్, ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ముగిసినప్పుడు గ్రాట్యుటీని చెల్లించాలి. ఉద్యోగి మరణించినప్పుడు, వైకల్యానికి గురైనప్పుడు, కాంట్రాక్ట్ ముగిసినప్పుడు ఐదేళ్లు పని చేసివుండాలన్న నిబంధన వర్తించదు. 2025 నవంబర్ 21 నుంచే గ్రాట్యుటీ నిబంధనలు అమల్లోకి వచ్చాయి.

## కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం: కేటీఆర్

సిరిసిల్ల, డిసెంబర్ 31 (ఈవార్తలు): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్ధిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్లతో అపారెల్ పార్క్ ఏర్పాటు చేసిది తామేనని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని కేటీఆర్ విమర్శించారు.

# టార్గెట్ 2047

### ప్రజలకు సీఎం కొత్త సంవత్సర శుభాకాంక్షలు



హైదరాబాద్, డిసెంబర్ 31 (ఈవార్తలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



హైదరాబాద్, డిసెంబర్ 31 (ఈవార్తలు): రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారం దిశగా, ప్రధాన ప్రతిపక్ష పార్టీగా, గత సంవత్సర కాలంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు, శ్రేణులు పోరాడి సాధించిన విజయాలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకు చిత్తశుద్ధితో, రాజీలేని పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ, నూతన సంవత్సరంలో రెట్టించిన పట్టుదలతో తమకు ప్రజలు అప్పగించిన బాధ్యతను నిర్వహిస్తుందని తెలిపారు. నూతన సంవత్సరంలో, వ్యవసాయ, సాగునీటి రంగాలు గాడినపడి.. అభివృద్ధి చెందాలని, తెలంగాణ రైతాంగం, మహిళలు, సకల జనులు, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుంటూ యువత, పలు రంగాలకు చెందిన వృత్తి నిపుణులు, తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

# నిమెసులైడ్ 100 ఎంజీ దాటితే వాడొద్దు

### డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 31 (ఈవార్తలు): నిమెసులైడ్ 100 ఎంజీ కంటే ఎక్కువ మోతాదులో ఉన్న మందులను ప్రజలు వాడొద్దని తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ బుధవారం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ మందుల తయారీ, విక్రయం మరియు పంపిణీని దేశవ్యాప్తంగా నిషేధిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిమెసులైడ్ అనేది నొప్పి నివారణకు వాడే నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్. అయితే ఇది కాలేయం (లివర్) పై విషపూరిత ప్రభావం చూపడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతోందని ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు సంప్రదింపుల అనంతరం, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940లోని సెక్షన్ 26ఏ కింద ఈ అధిక మోతాదు మందులను నిషేధించారు. కేవలం అధిక మోతాదు మందులకే ఈ నిషేధం వర్తిస్తుందని, తక్కువ మోతాదు ఫార్ములేషన్లు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ తరహా మందులు వాడుతున్న రోగులు తక్షణం వాటిని ఆపేయాలని




డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసిం సూచించారు. సురక్షితమైన ప్రత్యామ్నాయ చికిత్స కోసం అర్హులైన వైద్యులను సంప్రదించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిషేధిత మందులను కొనుగోలు చేయవద్దని, ఇళ్లలో నిల్వ ఉంచుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మార్కెట్ నుంచి ఈ మందులను పూర్తిగా తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ బ్రాండ్లను విక్రయించే ఫార్మా కంపెనీలు తక్షణం ఉత్పత్తిని నిలిపివేసి, మార్కెట్లో ఉన్న స్టాక్‌ను వెనక్కి పిలిపించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఈ మందులు విక్రయిస్తున్నట్లు గమనిస్తే సమీపంలోని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ లేదా డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# జీవన్‌దాన్.. జీవిత ప్రదాత

## ఏడాదిలో 301 మంది జీవితాల్లో వెలుగులు.. 93 బ్రెయిన్ డెడ కేసుల నుంచి 301 అవయవాల సేకరణ

**1,293 మంది జీవితాలకు వెలుగులు**



విశాఖపట్నం, డిసెంబర్ 31 (ఈవార్తలు): ఏపీ వైద్యరంగంలో మరో సరికొత్త రికార్డు నమోదయింది. మరణించిన తరువాత అవయవ దానం చేయకూడదు అన్న మూఢనమ్మకానికి స్వస్తి పలికి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది.. గతంలో ఎన్నడూ లేని విధంగా 301 మందికి జీవన్ దాన్ కార్యక్రమం ద్వారా నూతన వెలుగులు నింపి సరికొత్త రికార్డును ఏపీ ఆరోగ్య శాఖ సృష్టించింది. బ్రెయిన్ డేడ అయిన 93 మంది వ్యక్తుల నుంచి 301 అవయవాలు సర్ సేకరించి అవయవాల కోసం ఎదురుచూస్తున్న వారి జీవితాలకు కొత్త వెలుగులు నింపింది. ఏపీలో జీవన్ దాన్ కార్యక్రమం ప్రారంభం అయినప్పటి నుంచి ఇంత మొత్తంలో బ్రెయిన్ డేడ అయిన వ్యక్తుల నుంచి అవయవాలను స్వీకరించటం ఇదే మొదటిసారి.. గత ఏడాది 200 మార్కును దాటి రికార్డ్ సృష్టిస్తే ఈ ఏడాది కాలంలో 93 మంది బ్రెయిన్ డేడ వ్యక్తుల నుంచి 301 అవయవాలను స్వీకరించి రాష్ట్ర ఆరోగ్య చరిత్రలోనే సరికొత్త రికార్డును సృష్టించారు. రాష్ట్రంలో జీవన్ దాన్ కార్యక్రమం 2015 లో ప్రారంభమైంది. అప్పటినుంచి ఇప్పటివరకు 1293 అవయవాలను సేకరించి అవసరమైన రోగులకు అందించి వారి జీవితాల్లో ఆనందాన్ని తీసుకువచ్చారు.. బ్రెయిన్ డేడ అయిన 403 మంది వ్యక్తుల నుంచి 703 కిడ్నీలు, 316 లివర్లు, 91 గుండె, 181 ఊపిరితిత్తులు, 2 ప్యాంక్రియాసిస్, ఒక స్మాల్ బౌల్ అవయవాలను సేకరించారు. రాష్ట్రంలో జీవన్ దాన్ కార్యక్రమం ప్రారంభించి పదేళ్ల అవుతున్నప్పటికీ గడిచిన రెండేళ్లగా అవయవదాన కేసులు క్రమంగా పెరుగుతున్నాయి.. దీనికి గల కారణం జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు చూపిస్తున్న చొరవే.. ఆయన రాష్ట్ర కోఆర్డినేటర్ గా బాధితులు స్వీకరించిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించే విధంగా అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలకు కనువిప్పు కలిగిస్తున్నారు.. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది బ్రెయిన్ డేడ అయిన వ్యక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపు నుంచి దహన సంస్కరణలకు ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ అధికారిక లాంచనాలతో ఘన వీడ్కోలు పలకాలని సరికొత్త జీవోను తీసుకుని వచ్చి ప్రజలకు ప్రోత్సాహాన్ని అందించింది. దీనితో ప్రజలు తమ కుటుంబ సభ్యులను ప్రమాదవశాత్తు కోల్పోయిన సమయంలో కూడా మరి కొంతమంది జీవితాలకు వెలుగులు నింపాలన్న ఆలోచనతో అవయవ దానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. అందుకు నిదర్శనమే గత రెండేళ్లగా రాష్ట్రంలో పెరిగిన అవయవ దాన కేసుల సంఖ్య. కాగా, ఏపీ జీవన్ దాన్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ఆరోగ్య శాఖ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 300 అవయవాలను సేకరించి రికార్డు సృష్టించిన తరుణంలో ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తన సోషల్ మీడియా ద్వారా జీవన్ దాన్ టీంను అభినందించారు. ఆరోగ్యశాఖలోని అధికారులు వైద్యులు, సిబ్బంది సమన్వయంతోనే ఈ చరిత్ర సాధ్యమైందని పేర్కొన్నారు. ఒక్క ఏడాది కాలంలోనే 300 మందికి పైగా జీవితాల్లో కొత్త వెలుగులు నింపటం అభినందనీయమని కొనియాడారు.





# మేడారం భక్తుల కోలాహలం

**28 నుంచి మహాజాతర ప్రారంభం**

ఇప్పటి నుంచే పోటెత్తుతున్న భక్తులు

ములుగు, డిసెంబర్ 31 (ఈవార్తలు): ములుగు జిల్లాలోని మేడారం అప్పుడే ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు ముందే భక్తులు మేడారానికి క్యూ కడుతున్నారు. జాతర సమయంలో ఉండే విపరీతమైన రద్దీని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా చిన్న పిల్లలు ఉన్నవారు, వృద్ధులు ఇప్పుడే వచ్చి వనదేవతలను దర్శించుకుంటున్నారు. మేడారానికి తరలివస్తున్న భక్తులు తమ బరువుకు తూగేలా 'బంగారం' (బెల్లం) తూచి గద్దెల వద్ద సమర్పిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లులకు ఎదుర్కోళ్లు, యాట మొక్కులతో తమ భక్తిని చాటుకుంటున్నారు. మేడారంతో పాటు చుట్టుపక్కల 40 కిలోమీటర్ల మేర ఉండే ప్రతి చెట్టు, పుట్టను అమ్మవార్ల ప్రతిరూపంగా భావించడం ఇక్కడి విశేషం. జాతర సమయంలో అడవిలోని వన్యప్రాణులు భక్తులకు ఎలాంటి హాని చేయవనేది తరతరాలుగా వస్తున్న నమ్మకం. ఈసారి జాతరను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.251 కోట్లతో భారీ అభివృద్ధి పనులు చేపట్టింది. గద్దెల ఆధునికీకరణ, విశాలమైన క్యూలైన్లు, రాతి కట్టడాలు, రహదారుల విస్తరణతో మేడారం సరికొత్తగా కనిపిస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తలస్నానాల కోసం జంపన్న వాగు వద్ద కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర సమయంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ఊరట్టం, కన్నెపల్లి, నార్లాపూర్ వంటి గ్రామాలన్నీ కలిసి ఒక పెద్ద పట్టణంగా మారిపోతున్నాయి. ఇప్పటికే అక్కడ హోటళ్లు, బిర్యానీ సెంటర్లు వెలిశాయి. ఎడ్లబండ్ల నుంచి హెలికాప్టర్ సేవల వరకు, సామాన్యుల వినోదం నుంచి విలాసవంతమైన వస్తువుల వరకు అన్నీ మేడారంలో అందుబాటులోకి వస్తున్నాయి.ఖ

# హైదరాబాద్‌లో ప్రశాంతంగా ఉన్నా

**బెంగళూరులా ట్రాఫిక్ గోల లేదు**

**తడిసి మోపెడయ్యే ఖర్చులు లేవు**

**నెట్టింట్లో ఓ టెకీ పోస్ట్ వైరల్**

హైదరాబాద్/బెంగళూరు: బెంగళూరు నుంచి హైదరాబాద్ కు మారిపోయాక జీవితం ప్రశాంతంగా ఉందని ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ చెప్పారు. మానసికంగా, శారీరకంగా ప్రశాంతత లభించిందని, 2025లో తీసుకున్న మంచి నిర్ణయాల్లో ఇదొకటని ఆమె తెలిపారు. రోడ్ల మీద గుంతలు, ట్రాఫిక్ ఇబ్బందులు, గంటల తరబడి క్యాబ్ ల కోసం ఎదురుచూడటాలు, నాణ్యత లేని ఆహారం తినాల్సిన బాధ తప్పిందని చెప్పారు. బెంగళూరుతో పోలిస్తే హైదరాబాద్ లో ఖర్చులు కూడా భారీగా తగ్గాయని ఆమె పేర్కొన్నారు. ఉబెర్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న శ్రేయ ప్రసాద్ లింక్డిన్ లో చేసిన పోస్టు ప్రకారం.. హైదరాబాద్ వచ్చేశాక జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా, సంతోషంగా గడిచిపోతోందని శ్రేయ తన పోస్టులో వివరించారు. ప్రొఫెషనల్ జీవితం విషయానికి వస్తే బెంగళూరు తనకు ఎంతో ఇచ్చిందని ఆమె గుర్తు చేసుకున్నారు. అయితే, హైదరాబాద్ తనకు వ్యక్తిగత, వృత్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవడం నేర్పిందని అభిప్రాయపడ్డారు. ప్రొఫెషనల్ గా ఎదగడమంటే ఉన్నత పదవుల్లోకి వెళ్లడం మాత్రమే కాదని, కొన్నిసార్లు పనిచేసే ప్రాంతంలో మార్పులు కూడా అని చెప్పారు. ట్రాఫిక్ విషయంలో కానీ, ఫుడ్ విషయంలో కానీ హైదరాబాద్ చాలా బాగుందని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు ప్రస్తుతం వైరల్ గా మారడంతో నెటిజన్లు స్పందిస్తూ కామెంట్లు పెడుతున్నారు. ఏ విధంగా చూసుకున్నా బెంగళూరు కన్నా హైదరాబాద్ చాలా బెటర్ అని, అందుకే తాము ఆరేళ్ల క్రితమే సిటీకి వచ్చేశామని ఓ నెటిజన్ కామెంట్ చేశారు.

# సంక్రాంతికి మరో 11 రైళ్లు



సికింద్రాబాద్, డిసెంబర్ 31 (ఈవార్తలు): సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే తీపికబురు అందించింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం అదనంగా మరో 11 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కాకినాడ, వికారాబాద్, పార్వతీపురం, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య రాకపోకలు సాగిస్తాయని అధికారులు వెల్లడించారు. ప్రధానంగా కాకినాడ టౌన్-వికారాబాద్ (07186, 07460), వికారాబాద్-కాకినాడ టౌన్ (07185, 07187) మార్గాల్లో రైళ్లు నడవనున్నాయి. అలాగే వికారాబాద్-పార్వతీపురం (07461), పార్వతీపురం-వికారాబాద్ (07462), పార్వతీపురం-కాకినాడ టౌన్ (07463), సికింద్రాబాద్-పార్వతీపురం (07464, 07465) మధ్య కూడా సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని, ఇప్పటికే రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయని రైల్వే శాఖ తెలిపింది. మరోవైపు విజయవాడ మీదుగా కూడా పలు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. విశాఖపట్నం-చర్లపల్లి (08511) స్పెషల్ రైలు జనవరి 10, 12, 17, 19 తేదీల్లో సాయంత్రం 5.30 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.15కు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 11, 13, 18, 20 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. ఇక అనకాపల్లి-వికారాబాద్ ప్రత్యేక రైలు (07416) జనవరి 18న రాత్రి 9.45కు బయలుదేరనుంది. పండుగకు ప్రయాణికుల నుంచి డిమాండ ఎక్కువగా ఉ ండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# రుషికొండపై నిర్ణయం తీసుకోలేదు: ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, డిసెంబర్ 31 (ఈవార్తలు): విశాఖ రుషికొండ భవనాల వినియోగంపై స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయ సేకరణ తర్వాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. రుషికొండ భవనాలపై స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సూచించారన్నారు. మీడియాతో మాట్లాడుతూ రుషికొండ భవనాల అంశంపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. రుషికొండలోని భవనాలను మ్యూజియం, ఆధ్యాత్మిక కేంద్రం, రిసొరట్స్ తదితర అవసరాలకు వినియోగించాలని పలు సంస్థలు ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే ఏడాదిన్నరగా సరైన నిర్వహణ లేకపోవడంతో భవనాలు క్రమంగా పాడైపోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారని చెప్పారు.



# పవన్ కోసం కొండగట్టులో ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ**

మల్యాల, డిసెంబర్ 31 (ఈవార్తలు): జనవరి 3న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. పవన్ పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సభా స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం హెలిప్యాడ శిలాఫలకం, గుడి ఆవరణ ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఆలయ ఈవో శ్రీకాంతారావు, డీఎస్పీతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ బిల్లులు విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 31 (ఈవార్తలు): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో భాగంగా డిసెంబర్ నెలకు సంబంధించిన రూ.713 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఉద్యోగ సంఘాలతో కుదిరిన ఒప్పందం ప్రకారం, ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక శాఖాధికారులను ఈ నెల నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. గత కొన్నేళ్లుగా ఉద్యోగుల గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవులు, అడ్వాన్సులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంతో సుమారు రూ.10 వేల కోట్లకు చేరాయి. ఈ సమస్యపై ఉద్యోగ సంఘాలు జూన్ నెలలో ఆందోళన చేపట్టాయి. ప్రతి నెల రూ.700 కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. మొదటి విడతగా జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, ఆగస్టు నుంచి ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తోంది.

# 1000 మంది స్కిల్డ్ విద్యార్థులు

**పీపీపీ విధానంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ**

**రేవంత్ రెడ్డి ఛాన్సలర్‌గా, రిటైర్డ్ ఐఏఎస్ వైస్ ఛాన్సలర్‌గా స్కిల్స్ వర్సిటీ**

**పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్‌కు ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా**



హైదరాబాద్, డిసెంబర్ 31 (ఈవార్తలు): హైదరాబాద్‌లోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన విద్యార్థుల సంఖ్య వెయ్యికి చేరుకుంది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాన్ని అందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి గత ఏడాది ఆగస్టు 1న శంకుస్థాపన చేశారు. ఈ యూనివర్సిటీని పీపీపీ విధానంలో నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాన్సలర్‌గా, విశ్రాంత ఐఏఎస్ అధికారి సుబ్బారావు వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీని పర్యవేక్షిస్తోంది. పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డుకు ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో తాత్కాలిక క్యాంపస్ నిర్వహిస్తున్నారు. లాజిస్టిక్స్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, బ్యాంకింగ్ త్ండ ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో స్వల్పకాలిక, సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. మైక్రోసాఫ్ట్, రెడ్డీస్ ల్యాబ్స్, ఏఐజీ, అపోలో ఆసుపత్రులు, జీఎంఆర్ కార్గో వంటి సంస్థలు యూనివర్సిటీలో భాగస్వామ్యమయ్యాయి.

# దేశ దిమ్మరి అన్వేశ్‌పై కేసు నమోదు



హైదరాబాద్, డిసెంబర్ 31 (ఈవార్తలు): ప్రముఖ యూట్యూబర్ నా అన్వేషణ' ఛానల్ నిర్వాహకుడు అన్వేష్ పై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సనాతన ధర్మంపై, హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అభ్యంతరకర కంటెంట్ ప్రసారం చేశారని కరాటే కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ విదేశాల్లో పర్యటిస్తూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. ట్రావెల్, లైఫ్ స్టైల్ సహా ఇతరత్రా కంటెంట్ ను తన ఛానల్ లో ప్రసారం చేస్తూ తెలుగు రాష్ట్రాల్లో యూట్యూబర్ గా పేరుపొందాడు. అయితే, ఇటీవల హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అన్వేష్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. మండిపడ్డ నెటిజన్లు, ఆయన ఫాలోవర్లు అన్ సబ్ స్క్రైబ్ చేసి రిపోర్ట్ కొడుతున్నారు. అన్వేష్ వ్యాఖ్యలపై ఖమ్మం జిల్లా దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఖానాపురంహవేలి ఠాణాలో అన్వేష్‌పై కేసు నమోదైంది. తాజాగా, కరాటే కళ్యాణి ఫిర్యాదుతో హైదరాబాద్ లో మరో కేసు నమోదైంది.

# కేసీఆర్ నా కంటే జూనియర్

**గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

అమరావతి, డిసెంబర్ 31 (ఈవార్తలు): రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ పరిస్థితులపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శలు గుప్పించారు. ఏపీ మాజీ సీఎం జగన్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఏపీ, తెలంగాణ మధ్య పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలకు కేసీఆర్, జగన్ ప్రధాన కారణమని దుయ్యబట్టారు. కేసీఆర్ తనకంటే జూనియర్ అని, జగన్ డిక్టేటర్ అని విమర్శించారు. వీరిద్దరూ ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో విభజన సమస్యలను పరిష్కరించలేకపోయారని మండిపడ్డారు. గోదావరి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ హఠాత్తుగా రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగుతోందని... కూటమి ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతోందని బుచ్చయ్య చౌదరి తెలిపారు. విభజన సమస్యలు కొనసాగకుండా ఉండాలంటే నాయకత్వం సమర్థవంతంగా ఉండాలని, అది టీడీపీకే సాధ్యమని అన్నారు.

## మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)



రాశ్యధిపతి కుజుడు ఉచ్ఛపేడుతుండడంతో పాటు, రవి, బుధ, రాహు గ్రహాలు పూర్తి స్థాయిలో అనుకూలంగా ఉన్నందువల్ల జనవరి నెలంతా వైభవంగా సాగిపోతుంది. వృత్తి, వ్యాపారాల్లో డిమాండ్ బాగా పెరిగి, క్షణం కూడా తీరిక ఉండని పరిస్థితి ఏర్పడుతుంది. కలలో కూడా ఊహించని శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఉద్యోగాల్లో ప్రాధాన్యం, ప్రాభవం బాగా పెరుగుతాయి. ఉద్యోగులకు, నిరుద్యోగులకు ఆశించిన ఉద్యోగావకాశాలు అందివస్తాయి. ఏ ప్రయత్నం తలపెట్టినా విజయవంతం అవుతుంది. అసాధ్యమనుకున్న పనులను కూడా పూర్తి చేస్తారు. ఇంటాబయటా అనుకూలతలు పెరుగుతాయి. అదనపు ఆదాయ ప్రయత్నాలన్నీ సఫలీకృతాలనిస్తాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలు పొందుతారు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. దైవ కార్యాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు సమయం బాగా అనుకూలంగా ఉంది. ప్రేమ వ్యవహారాలు ఉత్సాహంగా సాగిపోతాయి.

## వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)



శుక్ర, బుధ, కుజులు భాగ్య స్థానంలో ప్రవేశించడం, లాభ స్థానంలో శని సంచారం, ధన స్థానంలో గురువు ఉండడం వల్ల ఆదాయం అంచనాలకు మించి వృద్ధి చెందే అవకాశం ఉంది. అనుకున్న దల్లా నెరవేరుతుంది. కుటుంబంలో సుఖ సంతోషాలకు లోటుండదు. ఇతరులకు మేలు జరిగే పనులు చేపడతారు. అదనపు ఆదాయ ప్రయత్నాలన్నీ కొద్ది శ్రమతో సఫలం అవుతాయి. బంధుమిత్రులతో సఖ్యత, సాన్నిహిత్యం పెరుగుతాయి. ఆస్తి, ఆర్థిక వ్యవహారాల్లో కొద్దిగా అప్రమత్తంగా ఉండడం మంచిది. ఇప్పుడు తీసుకునే నిర్ణయాలు, చేసే ఆలోచనలు సఫలీకృతాలనిస్తాయి. ఆరోగ్యం, ఆదాయం నిలకడగా సాగిపోతాయి. ముఖ్యమైన వ్యవహారాలన్నీ పూర్తవుతాయి. వృత్తి, ఉద్యోగాల్లో పురోగతి ఉంటుంది. వ్యాపారాల్లో లాభాలు అంచనాలకు మించి పెరుగు తాయి. జీవిత భాగస్వామితో కలిసి వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ధన ప్రాప్తి ఉంటుంది. విద్యార్థులు తేలికగా విజయాలు సాధిస్తారు. ప్రేమ వ్యవహారాలు సాఫీగా, సంతృప్తికరంగా సాగిపోతాయి.

## మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)



మధ్య మధ్య చిన్నపాటి సమస్యలు, ఇబ్బందులు, ఆటంకాలు ఉన్నప్పటికీ బుధ, శుక్ర, రవి గ్రహాల అనుకూలత వల్ల ఈ రాశివారికి ఈ నెలంతా చాలావరకు సానుకూలంగానే గడిచిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదాయానికి, ఆరోగ్యానికి లోటుండదు. అనుకున్న పనులు అనుకున్న విధంగా పూర్తవుతాయి. కుటుంబ జీవితం, దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగిపోతాయి. విద్యార్థులు కొద్ది శ్రమతో విజయాలు సాధిస్తారు. చేపట్టిన పనులు, వ్యవహారాలు సంతృప్తికరంగా పూర్తవుతాయి. మంచి పరిచయాలు ఏర్పడతాయి. సమాజంలో గౌరవమర్యాదలు వృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు, నిరుద్యోగులకు మంచి ఆఫర్లు అందుతాయి. ఉద్యోగంలో అధికారుల నుంచి ఆశించిన ప్రోత్సాహం లభిస్తుంది. అధికారులకు మీ సలహాలు ఉపకరిస్తాయి. వృత్తి, వ్యాపారాలు నల్లేరు మీద బండిలా సాగిపోతాయి. విదేశాల్లో ఉన్న పిల్లల నుంచి శుభవార్త అందుతుంది. వ్యక్తి గత సమస్యలు తగ్గుముఖం పడతాయి. ప్రేమ వ్యవహారాలు హ్యాపీగా, సాఫీగా సాగిపోతాయి.

## కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)



వ్యయ స్థానంలోని గురువు వల్ల ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. బంధు మిత్రులకు భారీగా సహాయం చేయడం జరుగుతుంది. ఇతర గ్రహాల అనుకూలత వల్ల ఎటువంటి ప్రయత్నమైనా సఫలీకృతాలనిస్తుంది. మనసులోని కోరికలు ఒకటి రెండు నెరవేరుతాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో రాబడి క్రమంగా పెరుగుతూ ఉంటుంది. ఆదాయం అంచనాలకు మించి వృద్ధి చెందుతుంది. రావలసిన డబ్బు చేతికి అందడం, బాకీలు వసూలు కావడం వంటివి జరుగుతాయి. ఆర్థిక పరిస్థితి ఇతరులకు సహాయం చేయగలిగిన స్థితిలో ఉంటుంది. ముఖ్యమైన వ్యవ హారాలు, పనులు కొద్ది శ్రమతో పూర్తవుతాయి. కొన్ని ముఖ్యమైన ఆర్థిక అవసరాలు తీరిపోతాయి. ఉన్నత స్థాయి వ్యక్తులతో సాన్నిహిత్యం పెరుగుతుంది. ఆస్తి వివాదం పరిష్కార దిశగా సాగుతుంది. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి. విద్యార్థులు బాగా శ్రమపడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించడం మంచిది.

## సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)



అష్టమ శని ప్రభావం కొద్దిగా ఉన్నప్పటికీ, రాశ్యధిపతి రవితో పాటు కుజ, గురు, శుక్రుల అనుకూలత వల్ల కొన్ని ముఖ్యమైన పనులు, వ్యవహారాలు సజావుగా సాగిపోతాయి. ప్రతి విషయం లోనూ వ్యయ ప్రయాసలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. స్వల్ప అనారోగ్యానికి అవకాశం ఉంది. ఆర్థిక విషయాలన్నీ సాదా సీదాగా సాగిపోతాయి. వృత్తి, ఉద్యోగాల్లో అధికారుల నుంచి ఆద రణ లభిస్తుంది. కొద్దిగా పనిభారం పెరిగినప్పటికీ, ఆశించిన ప్రతిఫలం ఉంటుంది. సామాజికంగా గౌరవ మర్యాదలకు లోటుండదు. మంచి పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ జీవితం హ్యాపీగా, సాఫీగా సాగిపోతుంది. పిల్లలు ఆశించిన స్థాయిలో వృద్ధిలోకి వస్తారు. ఉద్యోగపరంగా శుభ వార్తలు అందే అవకాశం కూడా ఉంది. వృత్తి జీవితం బిజీగా సాగిపోతుంది. వ్యాపారాల్లో ఆశించిన లాభా లుంటాయి. కొందరు బంధువుల వల్ల ఇబ్బందులుంటాయి. ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండడం మంచిది. విద్యార్థులు కష్టపడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు కొత్త పుంతలు తొక్కుతాయి.

## కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)



రాశ్యధిపతి బుధుడితో పాటు రాహు, గురు, శుక్ర గ్రహాల అనుకూలత వల్ల నెలంతా బాగా అనుకూలంగానే గడిచిపోతుంది. కుటుంబ జీవితంలో సుఖ సంతోషాలు నెలకొంటాయి. వృత్తి, ఉద్యోగాలు అనుకూలంగా సాగుతాయి. మీ పనితీరుతో అందరినీ ఆకట్టుకుంటారు. ఆదాయానికి లోటు ఉండదు కానీ, వృథా ఖర్చులు పెరుగుతాయి. అనవసర పరిచయాలకు దూరంగా ఉండడం మంచిది. ఒకటి రెండు వ్యక్తిగత సమస్యల నుంచి బయటపడతారు. ఆరోగ్యం బాగా అనుకూలంగా ఉంటుంది. కొద్ది ప్రయత్నంతో ఆస్తి, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకుంటారు. ఆర్థిక సమస్యల పరిష్కారంలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకోవడం మంచిది. వ్యాపారాలు సాదా సీదాగా సాగిపోతాయి. నిరుద్యోగులకు సొంత ఊర్లోనే ఉద్యోగం లభిస్తుంది. పెళ్లి ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. తలపెట్టిన పనులు నిదానంగా పూర్తవుతాయి. ఆర్థిక పరిస్థితి నిలకడగా ఉంటుంది. విద్యార్థులు శ్రమపడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాల్లో జాగ్రత్తలు అవసరం.




## తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)




గురు, శని, బుధ, కుజ గ్రహాల సంచారం బాగా అనుకూలంగా ఉన్నందువల్ల దేనికీ లోటుండని పరిస్థితి ఉంటుంది. అనుకున్న పనులు అనుకున్నట్టు పూర్తవుతాయి. వృత్తి, ఉద్యోగాల్లో మీ మాటకు విలువ పెరుగుతుంది. ప్రతిభా పాటవాలు ఒక వెలుగు వెలుగుతాయి. వ్యాపారాలు కొత్త పుంతలు తొక్కుతాయి. భాగ్య స్థానంలో గురువు ఉండడం వల్ల ఆర్థిక సమస్యలు ఉండక పోవచ్చు. ఉద్యోగులు, నిరుద్యోగులకు విదేశీ అవకాశాలు లభిస్తాయి. అదనపు ఆదాయ మార్గాలు విస్తరిస్తాయి. కుటుంబ సభ్యులతో ఆనందంగా కాలక్షేపం చేస్తారు. ముఖ్యమైన వ్యవహారాలన్నీ ఆటంకాలు లేకుండా పూర్తవుతాయి. అవివాహితులకు సొంత ఊర్లోనే మంచి సంబంధం కుదిరే అవకాశం ఉంది. కొందరు మిత్రులకు ఆర్థికంగా సహాయం చేస్తారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. విద్యార్థులు ఆశించిన స్థాయిలో విజయాలు సాధిస్తారు. ప్రేమ వ్యవహారాల్లో దూసుకు పోతారు. ఏ రంగానికి చెందినవారైనప్పటికీ పురోగతి ఉంటుంది. ఆశించిన శుభవార్తలు వింటారు.

## వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ట)



రాశ్యధిపతి కుజుడు ధన స్థానంలో శుక్ర, బుధులతో కలిసి ఉండడం వల్ల ఆర్థిక పరిస్థితి బాగా మెరుగుపడే అవకాశం ఉంది. ముఖ్యమైన అవసరాలు తీరడంతో పాటు, ఆర్థిక సమస్యలు దాదాపు పూర్తిగా పరిష్కారమవుతాయి. ఇతరత్రా కూడా నెలంతా హ్యాపీగా, సాఫీగా గడిచిపోయే అవకాశం ఉంది. ముఖ్యమైన వ్యవహారాలు, పెండింగ్ పనులను తేలికగా పూర్తి చేస్తారు. స్వల్ప అనారోగ్యం తప్పకపోవచ్చు. ఆస్తి వివాదంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. వ్యక్తిగతంగా చిన్నా చితకా సమస్యలుండవచ్చు. అధికారుల నుంచి కొద్దిపాటి ఒత్తిడి ఉండే అవకాశం ఉంది. వృత్తి, ఉద్యోగాల్లో పొరపాట్లు జరిగే అవకాశం ఉంది. ఆదాయం నిలకడగా ఉంటుంది కానీ, వృథా ఖర్చులు తగ్గించుకోవడం మంచిది. వ్యాపారం నిలకడగా సాగిపోతుంది. ఎవరితోనూ ఆర్థిక లావా దేవీలు పెట్టుకోవద్దు. విద్యార్థులు బాగా శ్రమ పడాల్సిన అవసరం ఉంటుంది. ప్రేమ వ్యవహారాల్లో కొద్దిపాటి చికాకులుంటాయి. ఎవరి మీదా ఆధారపడకపోవడం, ఎవరినీ నమ్మకపోవడం మంచిది.

## ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)



రవి, కుజ, శుక్ర, బుధుల అనుకూల సంచారంతో పాటు రాశ్యధిపతి గురువు కూడా అనుకూలంగా ఉన్నందువల్ల చాలా కాలంగా ఇబ్బంది పెడుతున్న కొన్ని కీలక వ్యక్తిగత, ఆర్థిక సమస్యల నుంచి పూర్తిగా బయటపడడం జరుగుతుంది. ఉద్యోగంలో మీ మాటకు, చేతకు తిరుగుండదు. అధికార యోగం పట్టే అవకాశం కూడా ఉంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగిపోతాయి. ఏ రంగంలో ఉన్నప్పటికీ ఆశించిన పురోగతి ఉంటుంది. ఇంటా బయటా సానుకూల వాతావరణం ఉంటుంది. అదనపు ఆదాయ మార్గాలు చాలావరకు సఫలీకృతాలనిస్తాయి. తలపెట్టిన పనులు కొద్దిగా నిదానంగా పూర్తవుతాయి. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించడం మంచిది. నిరుద్యోగులకు ఆశించిన కంపెనీల నుంచి ఆఫర్లు అందే అవకాశం ఉంది. ఉద్యోగం మారడానికి చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన ఫలితాలనిస్తాయి. బంధుమిత్రులకు సహాయం చేస్తారు. ప్రేమ వ్యవహారాలు హ్యాపీగా సాగిపోతాయి. ఎవరికీ వాగ్దానాలు చేయవద్దు.

## మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)




ఈ రాశికి తృతీయ స్థానంలో రాశ్యధిపతి శని సంచారంతో పాటు ఈ నెల 12 నుంచి ఈ రాశిలో శుక్ర, కుజుల సంచారం కూడా జరుగుతున్నందువల్ల ఆదాయం బాగా వృద్ధి చెందే అవకాశం ఉంది. ఆరోగ్యానికి, ఇతర సానుకూలతలకు కూడా లోటుండదు. ఉద్యోగ జీవితం ఉత్సాహంగా, ఉల్లా సంగా సాగిపోతుంది. ఉద్యోగంలో ప్రోత్సాహకర వాతావరణం ఉంటుంది. వృత్తి, వ్యాపారాల్లో అంచనాలకు మించి లాభాలందుతాయి. ముఖ్యంగా వ్యాపారాలు నష్టాల నుంచి బయటపడి, లాభాల బాటపడతాయి. ఎటువంటి ప్రయత్నం తలపెట్టినా విజయవంతం అవుతుంది. తల్లితండ్రులు, జ్యేష్ట సోదరుల నుంచి సహాయ సహకారాలు లభిస్తాయి. ఆకస్మిక ధన లాభానికి అవకాశం ఉంది. నిరుద్యోగులకు విదేశీ ఆఫర్లు కూడా అందుతాయి. పెండింగ్ పనులు చాలావరకు పూర్తవుతాయి. ముఖ్యమైన ఆర్థిక సమస్యల నుంచి బయట పడతారు. వ్యక్తిగత సమస్య ఒకటి పరిష్కారమవుతుంది. విద్యార్థులు శ్రమపడాల్సి ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఉత్సాహంగా సాగిపోతాయి.

## కుంభం (ధనిష్ట 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)



ధనాధిపతి గురువు అనుకూలంగా ఉండడంతో పాటు, ధన స్థానంలో రాశ్యధిపతి శని, లాభ స్థానంలో రవి, బుధ, కుజుల సంచారం వల్ల ఆదాయం బాగా వృద్ధి చెందే అవకాశం ఉంది. ఆకస్మిక ధన ప్రాప్తి కూడా కలుగుతుంది. ముఖ్యమైన అవసరాలు తీరిపోతాయి. ఆర్థిక సమస్యలు, ఒత్తిళ్లు బాగా తగ్గుతాయి. కొద్ది ప్రయత్నంతో వ్యక్తిగత సమస్యలు చాలావరకు పరిష్కారమవుతాయి. ఏలిన్నాటి శని ప్రభావం వల్ల ఇంటా బయటా కొద్దిగా వ్యయప్రయాసలు ఉండే అవకాశం ఉంది. కుటుంబ బాధ్యతలతో సతమతమవుతారు. వృత్తి, ఉద్యోగాల్లో శ్రమకు తగ్గ ప్రతిఫలం ఉంటుంది. వ్యాపారాలు లాభసాటిగా సాగిపోతాయి. అదనపు ఆదాయానికి అవకాశం ఉంది. కొన్ని ముఖ్య మైన పనులు నిదానంగా పూర్తవుతాయి. మీ నుంచి సహాయం పొందినవారు ముఖం చాటేస్తారు. ఎవరితోనూ ఆర్థిక లావాదేవీలు పెట్టుకోవద్దు. ఆదాయం నిలకడగా ఉంటుంది. ఆరోగ్యం పరవాలేదనిపిస్తుంది. విద్యార్థులకు శ్రమాధిక్యత తప్పదు. ప్రేమ వ్యవహారాలు సంతృప్తికరంగా సాగిపోతాయి.

## మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)



రాశ్యధిపతి గురువుతో పాటు దశమ స్థానంలో రవి, బుధ, శుక్ర గ్రహాలు బాగా అనుకూలంగా ఉండడం వల్ల ఉద్యోగంలో శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయి. పదోన్నతికి, జీతభత్యాల పెరుగుదలకు బాగా అవకాశం ఉంది. అనుకున్న పనులు అనుకున్నట్టు పూర్తవుతాయి. అదనపు ఆదాయ ప్రయత్నాలు కొద్ది శ్రమతో ఫలిస్తాయి. వృత్తి, ఉద్యోగాల్లో ప్రతిభా పాటవాలు వెలుగు లోకి వస్తాయి. అధికారులకు బాగా ఉపయోగపడతారు. వ్యాపారాలు లాభసాటిగా సాగిపోతాయి. నిరుద్యోగులకు, ఉద్యోగులకు మంచి ఆఫర్లు అందుతాయి. ఇంటా బయటా బాధ్యతలు పెరగడం వల్ల తీరిక ఉండని పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యమైన పనులు, వ్యవహారాలను పట్టుదలగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి ఇతరులకు సహాయం చేసే స్థితిలో ఉంటుంది. ఆహార, విహారాల్లో జాగ్రత్తగా ఉండడం మంచిది. వ్యక్తిగత సమస్యలు తగ్గుముఖం పడతాయి. విద్యార్థులు కొద్ది శ్రమతో ఘన విజయాలు సాధిస్తారు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఉత్సాహంగా సాగిపోతాయి.




# ప్రళయ్ ప్రయోగం సక్సెస్

పూరీ: భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని చేరుకుంది. బుధవారం ఒడిశా తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ప్రళయ్'ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను స్వల్ప వ్యవధిలో ప్రయోగించి వాటి సామర్థ్యాన్ని విజయవంతంగా పరిశీలించారు. యూజర్ ఎవాల్యుయేషన్ ట్రయల్స్‌లో భాగంగా ఈ పరీక్షలు నిర్వహించినట్లు రక్షణ శాఖ వెల్లడించింది. బుధవారం ఉదయం 10:30 గంటల సమయంలో రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది. ప్రయోగించిన రెండు క్షిపణులు నిర్దేశిత మార్గంలో ప్రయాణించి, లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించాయని అధికారులు తెలిపారు. చాందీపూర్ ఇంటిగ్రేటెడ టెస్ట్ రేంజ్‌లో మోహరించిన ట్రాకింగ్ సెన్సార్ల ద్వారా క్షిపణి పనితీరును ధృవీకరించుకున్నారు.

డీఆర్డీవో సీనియర్ శాస్త్రవేత్తలు, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. 'ప్రళయ్' క్షిపణి 150 నుంచి 500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన సాలిడ ప్రొపెల్లెంట్ క్వాసీ-బాలిస్టిక్ మిసైల్. అత్యాధునిక నావిగేషన్, గైడెన్స్ వ్యవస్థలతో పనిచేసే ఈ క్షిపణి.. వివిధ రకాల వార్‌హెడ్‌లను మోసుకెళ్తూ శత్రువుల స్థావరాలపై విరుచుకుపడగలదు. హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ తో పాటు పలు డీఆర్డీవో ల్యాబ్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ వంటి సంస్థల సహకారంతో దీనిని అభివృద్ధి చేశారు. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సాల్వో లాంచ్ విజయవంతం కావడంతో క్షిపణి విశ్వసనీయత నిరూపితమైందని పేర్కొన్నారు. ఈ విజయంపై డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ.. ఈ క్షిపణి వ్యవస్థను సైన్యంలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశలో ఉన్నాయని తెలిపారు.

## ఉత్తరాఖండ్‌లో సొరంగంలో ఢీకొన్న రెండు లోకోమోటివ్ రైళ్లు

డెహ్రాడూన్: నూతన సంవత్సర వేళ ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. టి.హెచ్.డి.సి నిర్మిస్తున్న విష్ణుగడ్‌పీపల్‌కోటి జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన పీపల్‌కోటి సొరంగంలో మంగళవారం అర్ధరాత్రి రెండు లోకోమోటివ్ రైళ్లు ఢీకొన్నాయి. షిఫ్ట్ మారుతున్న సమయంలో కార్మికులు, అధికారులను తీసుకువెళ్తున్న రైలు.. మెటీరియల్‌తో వస్తున్న మరో రైలును ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. లోకోమోటివ్ రైళ్లు ఢీకొన్న సమయంలో కార్మికుల రైల్లో మొత్తం 109 మంది ఉన్నారు. ఒక్కసారిగా జరిగిన ఈ ఘర్షణతో సొరంగం లోపల కార్మికులు భయాందోళనకు గురై కేకలు వేశారు. చీకటిగా ఉండే సొరంగం లోపల ఈ ప్రమాదం జరగడంతో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో మొత్తం 60 మందికి గాయాలు కాగా, వారిలో 10 మందిని గోపేశ్వర్‌లోని జిల్లా ఆసుపత్రికి, మరో 17 మందిని పీపల్‌కోటిలోని వివేకానంద ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. సమాచారం అందిన వెంటనే జిల్లా మెజిస్ట్రేట్ గౌరవ్ కుమార్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. లోపల చిక్కుకున్న కార్మికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎవరికీ ప్రాణాపాయం లేదని ఆయన స్పష్టం చేశారు. సాధారణంగా పొడవైన సొరంగాల్లో కార్మికులను, మెటీరియల్‌ను చేరవేయడానికి ఇలాంటి లోకోమోటివ్ రైళ్లను ఒకే ట్రాక్‌పై ఉపయోగిస్తుంటారు.

# మనిషి చేసే పనులను ఏఐ చేస్తోంది

**ఏఐ గాడ్‌ఫాదర్ హింటన్ హెచ్చరిక**

న్యూఢిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) పూర్తి స్థాయిలో పని చేయడానికి ఇంకా చాలా సమయం పడుతుంది అనుకునే వారికి ఇది కాస్త ఆలోచించాల్సిన హెచ్చరికే. ప్రపంచవ్యాప్తంగా ఏఐ గాడ్‌ఫాదర్'గా పేరొందిన జెఫ్రీ హింటన్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. 2025లోనే ఏఐ సామర్థ్యం ఏ స్థాయికి చేరిందో మనం చూసేశామని, ఈ వేగం ఇలాగే కొనసాగితే 2026 ప్రారంభంలోనే ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. ప్రస్తుతం ఏఐ కేవలం సపోర్టింగ్ టూల్‌గా మాత్రమే కాకుండా, మనిషి మెదడు చేసే పనులను కూడా చేయడం మొదలుపెట్టిందని హింటన్ తెలిపారు. ముఖ్యంగా వైట్-కాలర్ ఉద్యోగాలు అంటే ఆలోచన, రచన, డేటా విశ్లేషణ, నిర్ణయాలు తీసుకునే పనులు చేసే ఉద్యోగాలు ఎక్కువ ముప్పులో ఉన్నాయని చెప్పారు. ఒకప్పుడు ఇవి పూర్తిగా మనుషులకే సాధ్యమని భావించేవాళ్లం. కానీ ఇప్పుడు అదే పనిని ఏఐ వేగంగా, తక్కువ ఖర్చుతో చేయగలుగుతోందని ఆయన పేర్కొన్నారు. దీని వల్ల కంపెనీలు ఉద్యోగులను తగ్గించి, తక్కువ మంది సిబ్బందితోనే ఎక్కువ పని చేయించుకునే దిశగా వెళ్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. కరోనా తర్వాత ఇప్పటికే చాలా కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడంపైనే దృష్టి పెట్టాయి. అలాంటి సమయంలో ఏఐ రావడం వారికి మరింత అవకాశంగా మారిందని ఆర్థిక



నిపుణుల అభిప్రాయం. ఉత్పాదకత పెరిగే అవకాశం ఉన్నా, అదే స్థాయిలో కొత్త ఉద్యోగాలు సృష్టి కాకపోవచ్చన్న ఆందోళన వ్యక్తమవుతోంది. దీని ఫలితంగా నిరుద్యోగం పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అయితే పూర్తిగా ఆశ కోల్పోవాల్సిన అవసరం లేదని కూడా హింటన్ చెబుతున్నారు. అన్ని రంగాల్లో ఉద్యోగాలు అంతరించిపోవని, ఏఐ అభివృద్ధితో పాటు కొత్త రకాల ఉద్యోగాలు కూడా వస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఏఐ వ్యవస్థలను రూపొందించడం, పర్యవేక్షించడం, నియంత్రించడం, అలాగే నాయకత్వం, పాలసీ నిర్ణయాలు తీసుకునే రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉద్యోగాల అంశం కన్నా కూడా మరో పెద్ద ప్రమాదం ఉందని జెఫ్రీ హింటన్ హెచ్చరించారు. శక్తిమంతమైన ఏఐ వ్యవస్థలు క్రమంగా మోసపూరిత ప్రవర్తనను కూడా నేర్చుకునే అవకాశముందని చెప్పారు. లాభాల కోసం పరుగెత్తే కొన్ని కంపెనీలు భద్రతా నిబంధనలను పక్కన పెట్టి ఏఐని వినియోగిస్తే, అది సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తానికి, ఏఐ మన జీవితాలను సులభతరం చేసే శక్తి ఉన్నప్పటికీ, అదే సమయంలో పెద్ద సవాళ్లను కూడా ముందుకు తెస్తోంది. రానున్న రోజుల్లో ఏఐని ఎలా ఉపయోగించాలి, ఎలా నియంత్రించాలి అన్నదే ప్రభుత్వాలు, కంపెనీలు, సమాజం కలిసి ఆలోచించాల్సిన ప్రధాన అంశంగా మారింది.

# మునిగిపోతున్న ఇరాన్ రియాల్

**ఆకాశాన్నంటిన ధరలు.. ప్రజల నిరసనలు**

టెహ్రాన్: ఇరాన్ రాజధాని టెహ్రాన్ ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొట్టుమిట్టాడుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం, కరెన్సీ 'రియాల్' విలువ గతంలో ఎన్నడూ లేనంతగా (డాలర్‌కు 1.42 మిలియన్లు) పడిపోవడంతో వ్యాపారులు, సామాన్య ప్రజలు తిరుగుబాట పట్టారు. టెహ్రాన్‌లోని ప్రధాన వాణిజ్య కేంద్రాలు, మొబైల్ మార్కెట్లు, చారిత్రక 'గ్రాండ బజార్' మూతపడ్డాయి. జంహూరీ ఏరియాలో వేలాది మంది వ్యాపారులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో టెహ్రాన్ వీధులు రణరంగాన్ని తలపించాయి. ఇరాన్ దుస్థితికి కేవలం కరెన్సీ పతనం మాత్రమే కారణం కాదు. 2025 జూన్‌లో ఇజ్రాయెల్, అమెరికా జరిపిన 12 రోజుల వైమానిక దాడులు దేశాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ దాడుల్లో వెయ్యి మందికి పైగా మరణించడమే కాకుండా, కీలక అణు కేంద్రాలు, సైనిక స్థావరాలు ధ్వంసమయ్యాయి. దీనికి తోడు అమెరికా విధిస్తున్న కఠినమైన ఆర్థిక ఆంక్షలు, తీవ్రమైన నీటి ఎద్దడి, ఇంధన సంక్షోభం ఆ దేశాన్ని కోలుకోలేని దెబ్బ తీశాయి. ద్రవ్యోల్బణం 50



శాతానికి చేరువలో ఉండగా, ప్రభుత్వం పన్నులను 62 శాతం పెంచడం ప్రజల ఆగ్రహానికి ఆజ్యం పోసింది. ప్రజల నిరసనలు మిన్నంటడంతో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. కరెన్సీ పతనానికి బాధ్యత వహిస్తూ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ మహమ్మద్ రెజా ఫర్జిన్ రాజీనామా చేయగా, ఆయన స్థానంలో కొత్త గవర్నర్‌ను నియమించారు. ప్రజల డిమాండ్లు న్యాయమైనవేనని అంగీకరించిన అధ్యక్షుడు.. నిరసనకారుల ప్రతినిధులతో చర్చలు జరపాలని అంతర్గత వ్యవహారాల మంత్రిని ఆదేశించారు. అయితే, ఒకవైపు పశ్చిమ దేశాల ఒత్తిడి, మరోవైపు దేశవ్యాప్త అసమ్మతి మధ్య ఇరాన్ ప్రభుత్వం ఈ సంక్షోభం నుంచి ఎలా బయటపడుతుందనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.






# వందేభారత్ స్లీపర్ 'వాటర్ టెస్ట్' సక్సెస్

**గంటకు 180 కి.మీ. వేగంతో ట్రయల్ రన్**

న్యూఢిల్లీ: భారతీయ రైల్వే ప్రయాణికులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'వందేభారత్ స్లీపర్' రైలు ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. దీనికి సంబంధించిన ఆసక్తికరమైన వీడియోను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. కోటా-నాగ్డా సెక్షన్ మధ్య జరిగిన ఈ పరీక్షలో రైలు గంటకు 180 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించింది. ఈ సందర్భంగా రైలు స్థిరత్వాన్ని పరీక్షించేందుకు అధికారులు వినూత్నంగా 'వాటర్ టెస్ట్' నిర్వహించారు. రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్నా, లోపల టేబుల్ మీద పిరమిడ ఆకారంలో ఒకదానిపై ఒకటి పేర్చిన నీటి గ్లాసుల నుంచి ఒక్క చుక్క నీరు కూడా కింద పడలేదు. వీడియోలో మొబైల్ స్పీడోమీటర్ పై 182 కిలోమీటర్ల వేగం కనిపిస్తున్నప్పటికీ, రైలు ఏమాత్రం కుదుపులకు లోనుకాకుండా సాఫీగా ప్రయాణించిందని, ఇది ఈ కొత్త తరం రైలు సాంకేతిక పరిజ్ఞానానికి నిదర్శనమని మంత్రి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరిగాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నడుస్తున్న వందేభారత్ రైళ్లు సెమీ-హైస్పీడ చైర్ కార్ సేవలను మాత్రమే అందిస్తున్నాయి. అయితే దూర ప్రాంతాలకు, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వారి కోసం అత్యాధునిక హంగులతో ఈ స్లీపర్ వెర్షన్ ను రైల్వే శాఖ రూపొందించింది. రానున్న రోజుల్లో ఏసీ క్లాస్ ప్రయాణికులకు విమాన తరహా ప్రయాణ అనుభూతిని, సౌకర్యాన్ని ఈ రైళ్లు అందించనున్నాయి. ఇవి అందుబాటులోకి వస్తే రద్దీగా ఉండే రూట్లలో దూర ప్రాంతాల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని రైల్వే శాఖ వెల్లడించింది.

## లాభాలతో ముగిసిన 2025

2025 క్యాలెండర్ ఇయర్‌కు భారత స్టాక్ మార్కెట్లు ఘనంగా వీడ్కోలు పలికాయి. బుధవారం జరిగిన ఏడాది చివరి ట్రేడింగ్ సెషన్‌లో సూచీలు లాభాలతో ముగిశాయి. ఐటీ షేర్లు స్వల్పంగా నీరసించినప్పటికీ... మిగిలిన అన్ని ప్రధాన రంగాల్లో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్లు ఉత్సాహంగా కదిలాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 545.52 పాయింట్లు లాభపడి 85,220.6 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 190.75 పాయింట్లు ఎగబాకి 26,129.6 వద్ద ముగిసింది. దీంతో నిఫ్టీ వరుసగా పదో ఏడాది కూడా ఇన్వెస్టర్లకు లాభాలను అందించినట్లయింది. 2025లో నిఫ్టీ మొత్తంగా 10.5 శాతం లాభపడగా, సెన్సెక్స్ 9.06 శాతం వార్షిక రాబడిని నమోదు చేసింది. బీఎస్ఈలో టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అత్యధిక లాభాలను ఆర్జించాయి. మరోవైపు టీసీఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి టెక్నాలజీ షేర్లతో పాటు బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఆయిల్ అండ గ్యాస్ సూచీ 2.66 శాతం పెరిగి మార్కెట్ ర్యాలీకి నాయకత్వం వహించింది. బ్యాంకింగ్, రియల్టీ, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాలు 1 శాతానికి పైగా లాభపడ్డాయి. ఐటీ రంగం మాత్రం 0.3 శాతం వెనకబడింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ ఈ ఏడాది 5.7 శాతం లాభపడి వరుసగా ఆరో ఏడాది లాభాల్లో నిలిచింది. అయితే స్మాల్‌క్యాప్ సూచీ మాత్రం 2025లో 5.6 శాతం నష్టపోయింది. ప్రస్తుతం నిఫ్టీ 26,000 మార్క్ పైన స్థిరంగా కొనసాగడం సానుకూల అంశమని మార్కెట్ నిపుణులు విశ్లేషించారు. 26,20026,230 స్థాయిని దాటితే నిఫ్టీ తన ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి అయిన 26,320ని మళ్లీ పరీక్షించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## కారులో 150 కిలోల పేలుడు పదార్థాలు

జైపూర్: రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో 150 కిలోల అక్రమ అమ్మోనియం నైట్రేట్‌తో కూడిన పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యూరియా ఎరువుల సంచులలో దాచి ఉంచిన ఈ పేలుడు పదార్థాలతో పాటు, దాదాపు 200 పేలుడు కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల సేఫ్టీ ఫ్యూజ్ వైర్ (సుమారు 1,100 మీటర్లు)ను కూడా గుర్తించారు. బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాన్ని అడ్డుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితులు పేలుడు పదార్థాలను బుండి నుంచి టోంక్‌కు తరలిస్తుండగా పట్టుబడ్డారు. టోంక్ జిల్లా పోలీసులకు నిఘా వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు, బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా యూరియా సంచుల్లో అమ్మోనియం నైట్రేట్ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో సురేంద్ర మోచి, సురేంద్ర పట్వా అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి సేకరించారు, వాటిని ఎందుకు ఉపయోగించాలనుకున్నారు అనే విషయాలపై పోలీసులు వారిని విచారిస్తున్నారు.

## భారత్-పాక్ యుద్ధం రాకుండా చేశాం: చైనా

**ఇదేంటి.. మోదీ మౌనం వీడరేమి?: కాంగ్రెస్**

న్యూఢిల్లీ: భారత్-పాకిస్థాన్ మధ్య ఘర్షణల పరిష్కారానికి తామే మధ్యవర్తిత్వం వహించామని ఇదివరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనగా, ఇప్పుడు చైనా సైతం అదే తరహా ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు స్పందించడం లేదని ఆ పార్టీ ప్రశ్నించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నివారణకు తామే మధ్యవర్తిత్వం నెరిపినట్లు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆయన వ్యాఖ్యలను భారత ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. ఈ నేపథ్యంలో జైరామ్ రమేశ్ స్పందిస్తూ ఈ విమర్శలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణలను తానే ఆపానంటూ డొనాల్డ్ ట్రంప్ పలు అంతర్జాతీయ వేదికలపై ప్రకటించారని, దాదాపు 65 సార్లు ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం మౌనం వీడలేదని ఆయన విమర్శించారు. ఇప్పుడు చైనా విదేశాంగ మంత్రి కూడా అదే ప్రకటన చేయడం అనేక సందేహాలకు తావిస్తోందని ఆయన అన్నారు.

## ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరించండి

మాస్కో: కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేస్తున్న రష్యా... తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్ కు చెందిన మరింత భూభాగాన్ని ఆక్రమించుకునే దిశగా అడుగులు వేస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నుంచి సైన్యానికి ఉక్రెయిన్ భూభాగంలో భద్రతా బఫర్ జోన్'ను విస్తరించమని ఆదేశాలు వచ్చాయని రష్యా సైనిక జనరల్ వాలేరి గెరసిమోవ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సుమీ, ఖర్కీవ్ ప్రాంతాల్లోని కొన్ని గ్రామాలను ఆక్రమించేందుకు రష్యా సైన్యాలు ముందుకు సాగనున్నాయి. మరోవైపు, పుతిన్ అధికారిక నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లు ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పుతిన్ ఇచ్చిన ఆదేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. సరిహద్దుల్లో ఉక్రెయిన్ చొరబాట్లకు అడ్డుపడేలా భద్రతా బఫర్ జోన్ ఏర్పాటు చేయాలనేది పుతిన్ నిర్ణయం. ఇటీవల ఉక్రెయిన్ సుమీ ప్రాంతంలోని నాలుగు సరిహద్దు గ్రామాలను మాస్కో సీజ్ చేసింది. పుతిన్ ఇచ్చిన తాజా ఆదేశాల ప్రకారం, బఫర్ జోన్‌ను మరింత విస్తరించడం కోసం సైన్యాలు ముందుకు కదలనున్నాయి. ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు కొనసాగుతున్నప్పటికీ, పరస్పర దాడులు ఆగడం లేదు. రష్యా విదేశాంగ మంత్రి లవ్రోవ్ ప్రకారం, ఉక్రెయిన్ తాజాగా 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను రష్యాపై ప్రయోగించింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో సరిహద్దుల్లో సాంకేతిక, భౌగోళిక మార్పులపై మరిన్ని ఉద్రిక్తతలు ఏర్పడే అవకాశం ఉంది.

## అమెరికాలోని ప్రవాస ట్రక్ డ్రైవర్లకు ఊరట

వాషింగ్టన్: అమెరికాలోని ప్రవాస ట్రక్ డ్రైవర్లకు తాత్కాలికంగా ఊరట లభించింది. గడువు తేదీల్లో సమస్యలు ఉన్నాయంటూ కాలిఫోర్నియా ప్రభుత్వం 17 వేల కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్ లను రద్దు చేసింది. దీనిపై ట్రక్ డ్రైవర్లు కోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. 2026 మార్చి వరకూ ఈ లైసెన్స్ లు చెల్లుబాటు అవుతాయని ప్రకటించింది. చట్టబద్ధంగా లైసెన్స్ పొందినవారు అప్పటివరకు వాటిని కొనసాగించవచ్చని వెల్లడించింది. లైసెన్స్ లను రద్దు చేస్తూ ఇటీవల కాలిఫోర్నియా ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనపై ప్రవాస ట్రక్కు డ్రైవర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ట్రక్కు డ్రైవర్లు కోర్టును ఆశ్రయించారు. రవాణా ఏజెన్సీ తప్పులే లైసెన్సుల రద్దుకు కారణమని పౌర హక్కుల సంఘాలు కూడా ఆరోపించాయి.

## చైనా స్టీల్ దిగుమతులపై పన్ను

న్యూఢిల్లీ: స్టీలు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. స్టీలు దిగుమతులపై పన్ను విధిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. చైనా నుంచి దిగుమతి అవుతున్న చౌక స్టీలు ఉత్పత్తులే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి.. ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న పలు చౌక స్టీలు ఉత్పత్తులపై 12 శాతం పన్ను విధించింది. స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులకు కూడా ఇది వర్తిస్తుంది. దేశీయంగా ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయంతో చైనాకు షాక్ తగలనుంది. అక్కడి నుంచి మన దేశానికి దిగుమతయ్యే వస్తువులు తగ్గనున్నాయి. చైనా, వియత్నాం, నేపాల్ దేశాలకు ఈ సుంకాలు వర్తించనుండగా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కేంద్రం మినహాయింపు ప్రకటించింది. కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. స్టీలు ఉత్పత్తులపై దిగుమతి సుంకం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. తొలి ఏడాది 12 శాతం పన్ను, రెండో ఏడాది 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం పన్ను వసూలు చేయనున్నట్లు పేర్కొంది. స్టీల్ దిగుమతులు గణనీయంగా పెరగడంతో దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం కలుగుతోందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస్ (డీజీటీఆర్) తెలిపింది.

## వయ్యారి చిత్రం


అప్సర రాణి



# నవీన్ పొలిశెట్టి, మీనాక్షీ రిసెప్షన్!

కామెడీ ఎంటర్ టైనర్‌లతో ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న హీరో నవీన్ పొలిశెట్టి, క్రేజీ హీరోయిన్ మీనాక్షీ చౌదరి పెళ్లి రిసెప్షన్ హైదరాబాద్‌లో జరిగింది. అదేంటీ నవీన్ పొలిశెట్టి, మీనాక్షీ చౌదరీల పెళ్లి రిసెప్షన్ ఏంటీ?... వాళ్లకు పెళ్లి ఎప్పుడు జరిగింది?.. అనే వార్త ఫ్యాన్స్‌ని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. వివరాల్లోకి వెళితే...సినిమా ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. తాము నిర్మించిన సినిమాను, దాని కాన్సెప్ట్‌ని ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా మేకర్స్ ప్రమోషన్స్‌ని కొత్త పుంతలు తొక్కిస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. స్టార్ హీరోల సినిమాలకు సైతం ప్మోషన్స్ ప్రధాన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో మినిమమ్ బడ్జెట్ సినిమాలు, మినిమమ్ గ్యారెంటీ హీరోలు కూడా తమ సినిమాలని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి కొత్త పంథాని అనుసరిస్తున్నారు. దీంతో మూవీ ప్రమోషన్స్ హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి, మీనాక్షీ చౌదరి జంటగా నటించిన మూవీ 'అనగనగ ఒక రాజు'. మారి దర్శకుడు. సంక్రాంతి సందర్భంగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకొస్తోంది. కొంత విరామం తరువాత నవీన్ చేసిన సినిమా కావడంతో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రచార కార్యక్రమాలతో హోరెత్తిస్తున్నారు. ఇందులో భాగంగానే 'అనగనగ ఒక రాజు పెళ్లి రిసెప్షన్' పేరుతో ఓ ఈవెంట్‌ని టీమ్ తాజాగా నిర్వహించింది. కొత్త జంట రిసెప్షన్‌కు సిద్ధమైనట్టుగానే నవీన్ పొలిశెట్టి, మీనాక్షీ చౌదరి సిద్ధమై వేదికపై కూర్చున్నారు. ఈ సందర్భంగా మీడియాలోని పలువురు సీనియర్స్ వారికి గిఫ్ట్‌ల రూపంలో కవర్స్ అందిస్తూ వారికి నచ్చిన క్వొశ్చన్స్‌ని సంధించారు. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి తనదైన మార్కు సమాధానాలతో కడుపుబ్బా నవ్వించే ప్రయత్నం చేశాడు.

# పూజా హెగ్డే రిస్క్

తమిళ హీరో విజయ్ చివరి మూవీ జన నాయగన్‌లో మమితా బైజు, బాబీ డియోల్ నటిస్తున్నారు. అయితే, ఈ సినిమాలో పూజా హెగ్డే కూడా నటిస్తోంది. అయితే, ఈ పాత్ర చాలా చిన్నదట. సినిమాపై డైరెక్టర్ వినోద్ మాట్లాడుతూ.. చిన్న పాత్ర అయినా పూజా హెగ్డే ఒప్పుకోవడం చాలా హ్యాపీగా అనిపించిందని తెలిపారు. పూజా చాలా హార్డ్ వర్కర్ అని.. డౌన్ టు ఎర్త్ పర్సన్ అని కాంప్లిమెంట్స్ ఇచ్చాడు. అందరితోనూ కలిసిపోతుందని తెలిపాడు. ఈ మూవీలో తనకు బిగ్ పోర్షన్ లేకపోయినా.. విజయ్ కోసం నటించేందుకు ముందుకు వచ్చిందని వివరించాడు. ఇక మమిత విషయానికి వస్తే ఇందులో ఆమెకు యాక్షన్ సీక్వెన్సెస్ కూడా ఉన్నాయని, చాలా డెప్త్ ఉన్న క్యారెక్టర్ అని పేర్కొన్నాడు.





## సనానా ఆల్తఫ్ ప్రొఫెషనలిజం

మలయాళ ముద్దుగుమ్మ సనా ఆల్తఫ్‌కు ఊహించని అనుభవం ఎదురైంది. సోషల్ మీడియా ద్వారా ఓ నెటిజన్ ఆమెను డేటింగ్‌కు రమ్మని ఆఫర్ ఇచ్చాడు. వీలైనప్పుడు చెప్తే సనాను దుబాయ్ లేదా మాల్దీవులకు తీసుకెళ్తానని పలు పోస్టులు పెడుతున్నాడు. తాజాగా, ఈ విషయాన్ని తెలుపుతూ.. సనా తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్ట్ పెట్టింది. అంతేకాకుండా అసలు విషయాన్ని రివీల్ చేసింది. డేట్‌కి రమ్మని తనకు ఓ వ్యక్తి పదే పదే మెసేజ్ చేస్తున్నాడని చెప్తూ స్క్రీన్‌షాట్స్ పెట్టింది. అసలు అందులో ఏముందో ఇక్కడ తెలుసుకుందాం.. "డియర్ సనా.. ఎలా ఉన్నావు. నేను చెన్నైకి చెందిన వ్యాపారవేత్త, పారిశ్రామికవేత్త బాలాజీని. నాకు నీతో డేట్‌కి వెళ్లాలని ఉంది. దానికి నువ్వు ఎంత తీసుకుంటావో చెప్పు. అలాగే నీకు ఎప్పుడు వీలవుతుందో చెప్పు. దాన్ని బట్టి మనం డేట్ ప్లాన్ చేసుకుందాం. ఇండియాలో లేదంటే మాల్దీవులు, దుబాయ్ వంటి ప్రదేశాలకు వెళ్దాం. ఒకసారి నా గురించి ఆలోచించు" అని రాసుకొచ్చాడు. ఇక దీనికి సనా ఊహించని రిప్లై ఇచ్చింది. 'ఎంత ప్రొఫెషనల్‌గా, రొమాంటిక్‌గా ప్రపోజ్ చేశాడో' అనడంతో అంతా షాక్ అవుతున్నారు. ఎవరైనా ఇలాంటి మెసేజ్‌లు చేస్తే సీరియస్ అవుతారు కానీ ఇలాంటి రిప్లై ఇవ్వడమేంటని ఆశ్చర్యపోతున్నారు.



## న్యూ ఇయర్ కోసం పోర్చుగల్‌కు సమంత - రాజ్

సమంత- రాజ్.. డిసెంబర్ 1న కోయంబత్తూర్‌లోని ఈషా యోగా సెంటర్ సమీపంలో ఉన్న లింగ భైరవి ఆలయంలో భూతశుద్ధ పద్ధతిలో వివాహం చేసుకున్న వీరిద్దు.. వివాహం తర్వాత పెద్దగా మీడియా ముందుకు రాలేదు. సడెన్‌గా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో భాగంగా వెకేషన్ వెళ్ళింది. అందులో భాగంగానే పోర్చుగల్ లోని లిస్బన్ కి నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడానికి కొత్తజంట వెళ్ళింది. ముఖ్యంగా వివాహం తర్వాత వచ్చిన మొదటి న్యూ ఇయర్ కావడంతో అక్కడికి వెకేషన్ కి వెళ్ళింది ఈ జంట. ముఖ్యంగా అక్కడి నుంచి సమంత షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్న సమంత.. ఈ కొత్త ప్రయాణంలో ఉల్లాసమైన క్షణాలను, తాను సందర్శించిన మార్గాలను అభిమానులతో పంచుకుంది. ఇకపోతే చాలా కాలం తర్వాత ఇలా సంతోషంగా కనిపించి అభిమానులను మరింత సంతోషపరిచింది.



## వివేక్ ఆత్రేయతో రవితేజ సినిమా!

కిషోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కిన భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించగా, సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాతో ఎలాగైనా మంచి హిట్ అందుకుని సాలిడ్ కంబ్యాక్ ఇవ్వాలని రవితేజ భావిస్తున్నారు. అందుకే భర్త మహాశయులకు విజ్ఞప్తి ఫలితం మాస్ మహారాజాకు ఎంతో కీలకం కానుంది. ఈ సినిమా తర్వాత రవితేజ, శివ నిర్వాణతో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని, దీనికి ఇరుముడి అనే టైటిల్ ను మేకర్స్ పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. శివ నిర్వాణ మూవీతో పాటూ రవితేజ మరో సినిమాను కూడా లైన్ లో పెట్టినట్టు టాలీవుడ్ సర్కిల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి. విభిన్న జానర్లలో సినిమాలు తీసి టాలెంటెడ్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రవితేజ ఓ సినిమా చేయబోతున్నారని తెలుస్తోంది. సరిపోదా శనివారం తర్వాత వివేక్ ఎవరితో సినిమా చేస్తాడా అని అందరూ అనుకున్నారు కానీ ఇప్పటివరకు దానిపై ఎలాంటి అప్డేట్ లేదు. కానీ రీసెంట్ గా వివేక్ రవితేజను కలిసి ఓ కథ చెప్పారని, ప్రాజెక్ట్ ఆల్మోస్ట్ కన్ఫర్మ్ అయిందని అంటున్నారు.

## పెళ్లెందుకురా బాబూ : మలైకా అరోరా

బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, పెళ్లి గురించి, సంబంధాల గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా అమ్మాయిలకు ఇచ్చిన సలహాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. 'పెళ్లి అనేది జీవితంలో తప్పనిసరిగా చేయాల్సిన పని అనే ఆలోచన నుంచి ముందుగా బయటపడాలి' అంటూ మలైకా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తన అనుభవాలను ప్రస్తావిస్తూ, తన పెళ్లి అనుకున్నట్టుగా సాగలేదని మలైకా స్పష్టంగా చెప్పింది. 'నేను తీసుకున్న కొన్ని నిర్ణయాలు నా జీవితంలో బాధను మిగిల్చాయి. అందుకే నా లాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదని కోరుకుంటున్నాను. ముఖ్యంగా అమ్మాయిలు సమాజం లేదా కుటుంబ ఒత్తిడితో పెళ్లి చేసుకోవద్దు' అని పేర్కొంది.




# గిల్ కన్నా పడిక్కల్ నయం




పతిష్టాత్మక విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక స్టార్ బ్యాటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ఆటగాడు దేవదత్ పడిక్కల్ దుమ్మురేపుతున్నాడు. నిలకడైన బ్యాటింగ్‌తో భారత జట్టు తలుపులను బద్దలు కొట్టేందుకు సిద్ధమయ్యాడు. గత 4 మ్యాచ్‌ల్లో 3 సెంచరీలతో భారత సెలెక్షన్ కమిటీకి వార్నింగ్ పంపించాడు. విజయ్ హజారే ట్రోఫీలో జార్ఖండ్‌తో 147 పరుగులు చేసిన పడిక్కల్.. కేరళతో 124 పరుగులు చేశాడు. పాండిచ్చేరిపై 113 పరుగులు చేసిన అతను తమిళనాడుపై మాత్రం విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌లో 22 పరుగులే చేశాడు. 4 మ్యాచ్‌ల్లోనే 405 పరుగులు చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. కేవలం ఈ నాలుగు మ్యాచ్‌లే కాదు.. పడిక్కల్ ఓవరాల్ 'లిస్ట్-ఏ' కెరీర్ గణాంకాలు అసాధారణంగా ఉన్నాయి. ఇప్పటివరకు 36 మ్యాచ్‌లు ఆడిన పడిక్కల్ 81.51 సగటుతో 2,364 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 12 హాఫ్ సెంచరీలు ఉ ండటం గమనార్హం. భారత దేశవాళీ క్రికెట్‌లో మరే ఆటగాడికి కూడా ఈ రికార్డ్ లేదు. నిలకడైన ఆటతో పరుగుల మోత మోగిస్తున్న దేవదత్ పడిక్కల్‌పై అభిమానులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. అతని గణంకాలను చూసి అవాక్కవుతున్నారు. శుభ్‌మన్ గిల్ కంటే పడిక్కల్ ఎంతో నయమని కామెంట్ చేస్తున్నారు. అయితే, న్యూజిలాండ్‌తో జనవరి 11 నుంచి జరిగే మూడు వన్డేల సిరీస్‌లో పడిక్కల్ అవకాశం దక్కుతుందా? లేదా? అనే సస్పెన్స్‌గా మారింది. ఒకవేళ జట్టులోకి వచ్చినా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉన్న నేపథ్యంలో అతనికి తుది జట్టులో చోటు దక్కుతుందా? అనేది కూడా సందేహంగా మారింది.

# సచిన్ కొడుక్కి చుక్కలు



!సర్ఫరాజ్ ఖాన్ ఊచకోతప్రతిష్టాత్మక విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్(75 బంతుల్లో 9 ఫోర్లు, 14 సిక్స్‌లతో) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. గోవాతో బుధవారం జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఖాన్ పరుగుల సునామీ సృష్టించాడు. 9 ఫోర్లు, 14 సిక్సర్లతో వీర విహారం చేశాడు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోసాడు. అతని ధాటికి గోవా బౌలర్లు బెంబేలెత్తిపోయారు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన సర్ఫరాజ్ ఖాన్.. ఆరంభం నుంచే దూకుడు కనబర్చాడు. 56 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న సర్ఫరాజ్ ఖాన్.. సిక్సర్‌తోనే 150 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. 209.33 స్ట్రైక్‌రేట్‌తో పరుగుల విధ్వంసం సృష్టించాడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌ను కూడా సర్ఫరాజ్ ఖాన్ చీల్చి చెండాడాడు. సర్ఫరాజ్ ధాటికి 8 ఓవర్లు బౌలింగ్ చేసిన అర్జున్ టెండూల్కర్ 9.75 ఎకానమీతో 78 పరుగులు సమర్పించుకున్నాడు. ఇతర బౌలర్లు కూడా ధారళంగా పరుగులిచ్చారు. సర్ఫరాజ్ ఖాన్ విధ్వంసంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 444 పరుగులు చేసింది. సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు అతని తమ్ముడు ముషీర్ ఖాన్(66 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60), హార్దిక్ తోమోర్(28 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు. యశస్వి జైస్వాల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 46) త్రుటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. గోవా బౌలర్లలో వాసుకి కౌశిక్(2/60), లలిత్ యాదవ్(2/93) రెండేసి వికెట్లు తీయగా.. దర్శన్ మిసల్(3/98) మూడు వికెట్లు పడగొట్టాడు. దీప్ రాజ్(1/57) ఒక వికెట్ దక్కగా.. అర్జున్ టెండూల్కర్(0/78), శుభమ్ తరి(0/52) ధారళంగా పరుగులిచ్చుకున్నారు.






# సూర్యతో ఆ సంబంధాలు లేవు

ఖుషీ ముఖర్జీటీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో తనకు ఎలాంటి సంబంధాలు లేవని, ఫ్రెండ్లీగానే మెసేజ్‌లు చేసేవాడని బాలీవుడ నటి ఖుషీ ముఖర్జీ స్పష్టం చేసింది. ఓ ఇంటర్వ్యూలో సూర్య తనకు తరుచూ మెసేజ్‌లు చేసేవాడని ఆమె చెప్పిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ వ్యాఖ్యలను తప్పుడుగా అర్థం చేసుకున్న కొందరు నెటిజన్లు.. సూర్య మామూలోడు కాదంటూ కామెంట్ చేశారు. మరికొందరు మాత్రం పబ్లిసిటీ స్టంట్ అంటూ ఖుషీ ముఖర్జీపై విమర్శలు గుప్పించారు. దాంతో తన వ్యాఖ్యలపై ఖుషి ముఖర్జీ వివరణ ఇచ్చుకుంది. 'మా మధ్య ఏమీ లేదు. మేం జస్ట్ స్నేహితులం మాత్రమే. ఆ సమయంలో తాను ఒక మ్యాచ్‌లో ఓటమి పాలయ్యాడు. అతని ఓటమి నన్ను ఎంతో బాధించింది. అప్పుడే మెసేజ్‌లు చేసుకున్నాం. అంతకుమించి మా మధ్య ఏం లేదు. అతను నాకు మంచి స్నేహితుడు మాత్రమే.'అని ఖుషి ముఖర్జీ స్పష్టం చేసింది. ఓ ఇంటర్వ్యూలో ఏ క్రికెటర్‌తోనైనా డేటింగ్ చేయాలనుకుంటున్నారా? అని ఒక మీడియా ఈవెంట్‌లో ఖుషీ ముఖర్జీకి ప్రశ్న ఎదురైంది. 'చాలా మంది క్రికెటర్లు నా వెంటపడ్డారు. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ఒకరు. నేను ఏ క్రికెటర్‌తో డేటింగ్ చేయాలని అనుకోవడం లేదు. అయితే సూర్యకుమార్ యాదవ్ గతంలో నాకు తరచూ మెసేజ్‌లు చేసేవాడు. ఇప్పుడు మేం కాంటాక్ట్‌లో లేము. నన్ను ఎవరితోనూ లింక్ చేసి మాట్లాడటం నాకు నచ్చదు.'అని ఖుషీ ముఖర్జీ మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి.



# దుమ్మురేపుతున్న ఎస్ఆర్‌హెచ్...!

సౌతాఫ్రికా 20 లీగ్ 2025- 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీకి చెందిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ దుమ్మురేపుతోంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ కావ్య పాప్ టీమ్ సత్తా చాటింది. రెండు మ్యాచ్‌లకు రెండు గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. డిసెంబర్ 26న ఈ టోర్నీ ప్రారంభమవ్వగా.. మరుసటి రోజు పార్ల్ రాయల్స్‌తో తొలి మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ 137 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. భారీ విజయంతో ఈ టోర్నీలో శు భారంభం చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 186 పరుగులు చేసింది. జోర్డాన్ హెర్మెన్(62 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. డికాక్(42) మెరుపులు మెరిపించాడు. అనంతరం పార్ల్ రాయల్స్ 11.5 ఓవర్లలోనే 49 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. అన్రిచ్ నోర్జ్(4/13) నాలుగు వికెట్లు తీయగా.. ఆడమ్ మిల్నే, తారిందు రత్‌నాయకే రెండేసి వికెట్లు పడగొట్టారు. సోమవారం ప్రిటోరియా క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ 48 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. డికాక్(77), బ్రిట్జ్‌కే(52) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం ప్రిటోరియా క్యాపిటల్స్ 18 ఓవర్లలో 140 పరుగులకు కుప్పకూలింది. సన్‌రైజర్స్ బౌలర్లలో ఆడమ్ మిల్నే నాలుగు వికెట్లు తీయగా.. రత్‌నాయకే రెండేసి వికెట్లు పడగొట్టాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయం సాధించడంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కావ్య పాప టీమ్‌కు తిరుగులేదని, సన్‌రైజర్స్ తమ్ముడు దుమ్మురేపుతున్నాడని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# 6 కిలోలు తగ్గిన శ్రేయస్‌స్టార్




బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ గ్రౌండ్‌లో అడుగుపెట్టడం మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉ న్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో అతను గాయపడ్డ విషయం తెలిసిందే. క్యాచ్ అందుకోబోయి కింద పడ్డ అయ్యర్‌కు .. కడుపులో మోచేయి వత్తేసింది. దీంతో అతని ప్లీహం(స్ప్లీన్) దెబ్బతిన్నది. దాని నుంచి రక్తస్రావం జరిగింది. అయితే ప్రమాదం నుంచి ఇంకా కోలుకుంటున్న శ్రేయాస్ అయ్యర్.. న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉ ంటాడన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ ఓ నివేదిక ప్రకారం మాత్రం ప్రమాదం తర్వాత అయ్యర్ సుమారు ఆరు కిలోల బరువు తగ్గినట్లు తెలుస్తోంది. అతని మాంస కణజాలం తగ్గడం వల్ల బరువు చాలా వేగంగా కోల్పోయినట్లు డాక్టర్లు చెబుతున్నారు. విజయ్ హజారే ట్రోఫీలో శ్రేయాస్ అయ్యర్ ఆడే అవకాశాలు ఉన్నట్లు ఓ మీడియా కథనాన్ని రాసింది. జనవరి 3, 6వ తేదీల్లో జరిగే మ్యాచుల్లో అతను ఆడుతాడని డౌట్ వ్యక్తం చేసింది. దీంతో కివీస్‌తో జరిగే వన్డే సిరీస్‌కు అయ్యర్ అందుబాటులో ఉంటాడని కూడా ఊహాగానాలు వినిపించాయి. అయితే శ్రేయార్ అయ్యర్ 50 ఓవర్ల మ్యాచ్ ఆడగలడా లేదా అన్నది సందేహంగా ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

# మా తదుపరి లక్ష్యం టీ20 కప్




హర్మన్‌ప్రీత్ కౌర్2025 తమకు అద్భుతంగా సాగిందని భారత మహిళల కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తెలిపింది. వన్డే ప్రపంచకప్ గెలవడంతో పాటు చిరస్మరణీయమైన విజయాలను అందుకున్నామని సంతోషం వ్యక్తం చేసింది. నూతన సంవత్సరంలో టీ20 ప్రపంచకప్ గెలవడమే తమ తదుపరి లక్ష్యమని చెప్పుకొచ్చింది. శ్రీలంకతో ఐదు టీ20ల సిరీస్‌ను 5-0తో క్లీన్ స్వీప్ చేసిన అనంతరం హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడింది. 'ఈ ఏడాది(2025) మాకు అద్భుతంగా సాగింది. మా కష్టానికి ఈ ఏడాది తగిన గుర్తింపు లభించింది. ఈ సంవత్సరం మేం అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాం. మేం చాలా టీ20 క్రికెట్ ఆడాం. మా స్ట్రైక్‌రేట్లు, ప్రమాణాలను పెంచడం గురించి మా కోచ్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ చాలా సంతోషంగా ఉన్నారు. మేం ఆ ప్రమాణాలను నెలకొల్పాలనుకున్నాం. భవిష్యత్తులో ఈ సిరీస్ విజయాన్ని ఒక ఉదాహరణగా తీసుకొని ముందుకు వెళ్లాలనుకుంటున్నాం. ఒక బ్యాటర్‌గా జట్టుకు బలాన్ని అందించడం నా బాధ్యత. వన్డేల నుంచి టీ20లకు మారడం అంత సులువు కాదు. కానీ ఆడటానికి ప్రతీ ఒక్కరూ ఎంతో ఉత్సాహం చూపించారు. ఈ సిరీస్ గెలిచేందుకు మేం కష్టపడ్డాం. అన్నీ అనుకున్నట్లు జరిగినందుకు సంతోషంగా ఉంది. మాకు ఎంతో ముఖ్యమైన డబ్ల్యూపీఎల్‌ను ఆస్వాదిస్తాం. వచ్చే 6 నెలలు మాకు చాలా కీలకం. మేం కష్టపడి పనిచేస్తూ మా ప్రమాణాలను మరింత పెంచుకోవాలనుకుంటున్నాం.'అని హర్మన్‌ప్రీత్ కౌర్ చెప్పుకొచ్చింది.

ఈవార్తలు ప్రజావాణి
సంపాదకీయం
www.evarthalu.com
నేటి ఈవార్తలు
గురువారం 1-1-2026




# కొత్త ఏడాదిలోకి స్వాగతం

కాలచక్రం మరో మలుపు తిరిగింది. గడిచిన ఏడాది జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, సరికొత్త ఆశయాలతో 2026 నూతన సంవత్సరానికి లోకం ఘనస్వాగతం పలుకుతోంది. ప్రతి ఏడాది క్యాలెండర్ మారడమే కాదు, మనిషి ఆలోచనా విధానంలోనూ మార్పు రావాలని ఈ కొత్త ఏడాది మనల్ని హెచ్చరిస్తోంది. గత ఏడాది పడ్డ కష్టాలు, ఎదురైన సవాళ్లు మనకు పాఠాలు నేర్పాయి. ఆ అనుభవాలను పునాదులుగా చేసుకుని భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన సమయం ఇది. సాంకేతికత పెరిగి ప్రపంచం చిన్నదైపోతున్న వేళ, మానవ సంబంధాలను కాపాడుకుంటూనే పురోగతి వైపు అడుగులు వేయాలి. ముఖ్యంగా యువత తమ నైపుణ్యాలకు పదును పెట్టుకుని, రేపటి ప్రపంచానికి నాయకత్వం వహించేలా సిద్ధపడాలి. కొత్త ఏడాది కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కాకూడదు. పర్యావరణ పరిరక్షణ, సమాజ హితం, వ్యక్తిగత క్రమశిక్షణ వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ ఒక దృఢ సంకల్పం తీసుకోవాలి. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, శాంతి సౌభ్రాతృత్వాలతో మెలగాలని ఆకాంక్షిద్దాం. చీకటిని చీల్చుకుంటూ వచ్చే సూర్యకిరణంలా, 2026 ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కోరుకుందాం. పాత చేదు జ్ఞాపకాలను విడనాడి, స్వచ్ఛమైన మనసుతో, రెట్టింపు ఉత్సాహంతో ఈ నవ వసంతంలోకి అడుగుపెడదాం.

*– అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు!*



# 5 ట్రిలియన్ డాలర్లే లక్ష్యం

**2026 నూతన** సంవత్సర ఆరంభం మన దేశ గమనాన్ని నిర్దేశించే కీలక మలుపుగా నిలుస్తోంది. ఒక దేశ భవిష్యత్తు కేవలం గణాంకాలపైనే కాకుండా, ఆ దేశం తీసుకునే విధానపరమైన నిర్ణయాలు మరియు సామాజిక మార్పులపై ఆధారపడి ఉంటుంది. భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే క్రమంలో 2026 అత్యంత కీలకం. తయారీ రంగాన్ని బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాల కల్పన మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారానే ఇది సాధ్యమవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలి. కృత్రిమ మేధ వినియోగం పెరగడం వల్ల ఉపాధి రంగంలో పెనుమార్పులు రానున్నాయి. మన యువతకు సరికొత్త సాంకేతిక నైపుణ్యాలను అందించడం ద్వారానే అంతర్జాతీయ వేదికపై మనం పోటీ పడగలం. సెమీకండక్టర్ల తయారీలో స్వయం సమృద్ధి సాధించడం దేశ భవిష్యత్తుకు వెన్నెముక వంటిది. కాలుష్య నివారణ మరియు పర్యావరణ పరిరక్షణ ఇప్పుడు ప్రపంచవ్యాప్త సవాలు. 2026 నాటికి సౌర, పవన శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం తప్పనిసరి. నెట్–జీరో లక్ష్యం దిశగా భారత్ అడుగులు వేగవంతం కావాలి. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా కలిగిన దేశం. ఈ 'డెమోగ్రాఫిక్ డివిడెండను సద్వినియోగం చేసుకోవాలంటే నాణ్యమైన విద్య, ఆరోగ్య సదుపాయాలు మరియు నూతన ఉపాధి అవకాశాలు కల్పించాలి. యువత కేవలం ఉద్యోగార్థులుగా కాకుండా, 'స్టార్టప్'ల ద్వారా ఉద్యోగ ప్రదాతలుగా మారాలి. దేశాభివృద్ధి అంటే కేవలం నగరాల అభివృద్ధి మాత్రమే కాదు. ప్రాంతీయ అసమానతలు తొలగిస్తూ, అట్టడుగు వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. బలమైన ప్రజాస్వామ్య విలువలు, పారదర్శకమైన పాలన దేశ స్థిరత్వానికి పునాదులు. 2026 సంవత్సరం మన ముందు సవాళ్లతో పాటు అపారమైన అవకాశాలను కూడా ఉంచుతోంది. రాజకీయాలకు అతీతంగా, దేశ ప్రయోజనాలే పరమావధిగా మనం తీసుకునే నిర్ణయాలే రాబోయే దశాబ్ద కాలపు భారత చిత్రాన్ని గీస్తాయి. ఐకమత్యంతో, దూరదృష్టితో ముందడుగు వేస్తేనే 'వికసిత్ భారత్' కల సాకారమవుతుంది.

**- ఈవార్తలు సంపాదకీయ విభాగం**

దాదాపు రెండేళ్ల పాటు తెరమరుగున ఉన్న కేసీఆర్, 2026ను 'పోరాటాల సంవత్సరంగా' మలచుకోనున్నారు. జనవరి 2026 రెండో వారం నుండి ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటమే ప్రధాన అజెండాగా 'జల సాధన' ఉద్యమాన్ని ఆయన చేపట్టనున్నారు.




కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలు' (మహిళలకు రూ. 2500 సాయం, తులం బంగారం వంటివి) అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం కేసీఆర్ తక్షణ వ్యూహం. వరుస ఓటములతో కుంగిపోయిన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడానికి కేసీఆర్ క్షేత్రస్థాయి మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు సుమారు 3,500 సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం పార్టీకి కొత్త ఊపిరి పోసింది. దీనిని పునాదిగా చేసుకుని పార్టీ కమిటీలను గ్రామ స్థాయి నుండి ప్రక్షాళన చేయనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల జాప్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన తన ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కేవలం సభకు హాజరు కావడమే కాకుండా, ప్రజల గొంతుకగా సభలో చర్చలకు నేతృత్వం వహించాలని కేసీఆర్ భావిస్తున్నారు. కేసీఆర్ తన వ్యూహాల్లో కుటుంబ సభ్యులకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయి. ఉత్తర తెలంగాణలో హరీష్ రావు, దక్షిణ తెలంగాణలో కేటీఆర్ పాదయాత్రలు చేసేలా కేసీఆర్ ప్రణాళిక సిద్ధం చేశారు. పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడటం (కవిత చేసిన వ్యాఖ్యలు వంటివి) కేసీఆర్‌కు ఒక సవాలుగా మారింది. వీటిని చక్కదిద్ది పార్టీని ఏకతాటిపైకి తీసుకురావడం ఆయన ప్రధాన లక్ష్యం. రాబోయే రోజుల్లో కేసీఆర్ వ్యూహాలన్నీ 2028 అసెంబ్లీ ఎన్నికల చుట్టూనే తిరగనున్నాయి. ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు, రైతు భరోసా చెల్లింపుల్లో జాప్యాన్ని ప్రధానాంశాలుగా మలచుకుని రైతుల్లో కోల్పోయిన నమ్మకాన్ని తిరిగి పొందాలని ఆయన చూస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఢిల్లీ పార్టీలని, తెలంగాణ ప్రయోజనాలు కేవలం ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మళ్ళీ ప్రజలకు వివరించడం కేసీఆర్ వ్యూహం. కేసీఆర్ వ్యూహాలు ఇప్పుడు 'రక్షణ' నుండి 'దాడి' వైపు మళ్లుతున్నాయి. 2026 సంవత్సరం ఆయన రాజకీయ ప్రస్థానంలో పునరుజ్జీవనానికి నాంది కావాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను తన అనుకూలంగా మార్చుకోవడంలో సిద్ధహస్తుడైన కేసీఆర్, రాబోయే రోజుల్లో మరిన్ని సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఇది తెలంగాణ రాజకీయాలను మరింత వేడెక్కించనుంది.

## రచయితలకు ఆహ్వానం!

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

OWNED, PUBLISHED BY **BOMMAKANTI SHRAVAN KUMAR**, PRINTED BY SUNDAY PRINTING PRESS, #3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR - 522006, ANDHRA PRADESH. PUBLISHED AT #4-36, BALWANTHAPOOR, MALLIAL MANDAL, JAGITIAL DISTRICT - 505452, TELANGANA, EMAIL ID: contact@evarthalu.com, PHONE NUMBER: 9440455811, EDITOR: **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NO.: TGTEL/25/A1385. CORPORATE OFFICE: #1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI DISTRICT - 500010, TELANGANA. Landline: 040-35673004.